మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 11-12-2025 | సంపుటి : 14 | సంచిక :185 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Thursday | 11-12-2025 | Volume :14 | Issue:185 | Pages:8 | Cost : 3 |

**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## మొరాకోలో ఘోర ప్రమాదం..

### రెండు భవనాలు కూలి 19 మంది మృతి



**ఇంటర్నెట్ డెస్క్:** మొరాకో దేశంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. అత్యంత రద్దీగా ఉండే ప్రదేశాలలో ఒకటైన పురాతన ఫెజ్ నగరంలో రెండు భవనాలు కూలిపోయిన ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 16 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న సహాయక బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. తీవ్రంగా శ్రమించి శిథిలాలలో చిక్కు కున్న వారిని రక్షించాయి. ఫెజ్ ప్రిఫె క్చర్‌లోని స్థానిక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రమా దానికి గురైన రెండు నాలుగంతస్తుల భవనాలను ఎవరూ పట్టిం చుకోకపోవడంతో కొంతకాలంగా నిర్లక్ష్యా నికి గురై శిథిలా వస్థకు చేరాయని తెలిపారు. ప్రమాదానికి ముందు ఆ భవనాల్లో సుమారు 8 కుటుంబాలు నివాసం సాగి స్తున్నాయని వారు పేర్కొ న్నారు. భవనం కూలి పోవ డంపై విచార ణ చేపట్టిన అధికారులు.. నిర్మా ణంలో ఏమైనా నిర్లక్ష్య ం జరిగిందా లేక శిథిలా వస్థకు చేరిన విషయమై అధికా రులకు ముందే సమాచారం అంది ందా, లేదా అనే కోణంలో దర్యాప్తు చేపట్ట నున్నారు.

**వెల్లువెత్తిన నిరసనలు..**

ఇక.. ఫెజ్ నగరంలో సుమారు రెండు నెలల క్రితం జీవన పరిస్థితులు క్షీణించడంతో.. పేదరికం నిరుద్యోగం,ప్రజాసేవల వైఫల్యంపై దేశవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. యువత చేపట్టిన ఈ నిరసనలు.. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకూ వ్యాపించాయి. దీంతో ఈ నిరసనలు హింసాత్మక ఘర్షణలుగా మారాయి. దీంతో అక్కడ చాలా మంది ఒక్కసారిగా రోడ్డున పడ్డారు.

ఇదిలా ఉండగా.. గత కొన్నేళ్లుగా ఆ దేశంలో భవనాలు కూలిపోయే ఘటనలు పునరావృతమవుతూనే ఉన్నాయి.



## స్టార్టప్‌లకు

# ₹1000 కోట్లు ఫండ్

## గుడ్‌న్యూస్ చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్, డిసెంబర్ 10 (నమస్తే హైద రాబాద్) :**తెలంగాణను కేవలం స్టార్టప్‌ల కేంద్రంగా మాత్రమే కాకుండా ఆ కంపెనీలు యూనికార్న్ - 1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన కంపెనీ) కంపెనీలు గా ఎదిగేందుకు అనుకూలమైన వాతావ రణాన్ని సృష్టించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి తమ ప్రభుత్వం రూ. 1000 కోట్లతో స్టార్టప్ ఫండ్ ఏర్పాటు చేస్తుందని ఆయన ప్రకటించారు.

హైదరాబాద్‌లోని టీ-హబ్‌లో జరిగిన గూగుల్ స్టార్టప్ ప్రారంభోత్సవ కార్య క్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆయన స్టార్టప్‌ల విజయానికి అవసరమైన అంశాలను వివరించారు. తాను ఫుట్‌బాల్ ఆడతానని.. ఫుట్‌బాల్‌లో సమిష్టి కృషి అవసరమని చెప్పారు. పట్టుదలతో సాధన చేయాలని.. చివరకు గెలుపు చాలా ముఖ్యమని అన్నారు. స్టార్టప్‌లు కూడా అదే విధంగా సమిష్టిగా, పట్టుదలతో, విజయం లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్‌కు అవసరమైన అన్ని సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో ఉన్న అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొ న్నారు. ఈ సందర్భంగా యువ స్టార్టప్ వ్యవస్థాపకులలో స్ఫూర్తి నింపేందుకు గూగుల్ ఆవిర్భావ కథను గుర్తు చేశారు. ఉన్నత ఆశయాలతో 1998లో ఇద్దరు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ మిత్రులు కలిసి కాలిఫోర్నియాలో ఒక గ్యారేజీలో స్టార్టప్‌ను ప్రారంభించారన్నారు. అదే నేటి ప్రఖ్యాత గూగుల్ కంపెనీగా అవతరించిందని వ్యాఖ్యా నించారు. యువకులు కూడా అటువంటి కలలను సాకారం చేసుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధిని ఆకాం క్షించి, ప్రపంచానికి తెలంగాణ బ్రాండ్‌ను పరిచ యం చేయాలనే సంక ల్పంతోనే తాము గత రెండు రోజులు 'తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మి ట్'ను నిర్వహిం చామని సీఎం తెలిపారు. రూ. 1,000 కోట్ల స్టార్టప్ ఫండ్‌తోపాటు, టీ-హబ్ వంటి ఇన్‌క్యుబేటర్ల ద్వారా తెలంగాణ స్టార్టప్ ఎకోసిస్టంను మరింత బలోపేతం చేసి, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఈ చర్యలు ఉపకరిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. కాగా, సీఎం రేవంత్ రెడ్డి కాసేపట్లో ఢిల్లీ వెళ్లనున్నారు. గ్లోబల్ సమ్మిట్‌పై సీఎం హైకమాండ్‌కు నివేదికను అందజేయనున్నారు.

## పెళ్లి చేస్తామని నమ్మించి, ఇంటికి పిలిపించి..



**సంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, డిసెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) :** అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీరంగూడలో దారుణం జరిగింది. తమ కూతురిని ప్రేమిస్తున్నాడనే కారణంతో ఓ యువకు ణ్ని ఇంటికి పిలిపించి హతమార్చారు యువతి తల్లిదండ్రులు. అసలేం జరిగిందంటే...

జ్యోతి శ్రావణ్ సాయి అనే 20 ఏళ్ల యువకుడు.. మైసమ్మగూడలోని సెయింట్ పీటర్ కళాశాలలో బీటెక్ సెకండియర్ చదువుతున్నాడు. కుత్బుల్లాపూర్ లో రూమ్ తీసుకుని అక్కడి నుంచి రోజూ కాలేజీకి వెళ్లివస్తున్నాడు. ఇతను.. బీరంగూడకు చెందిన శ్రీజ అనే 19 ఏళ్ల యువతితో కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్నాడు. వీరిద్దరూ పదో తర గతి వరకూ కలిసి చదువు కోవడంతో సాన్నిహి త్యం ఏర్పడి.. ప్రేమకు దారితీ సినట్టు తెలుస్తోంది.

2 లో

## దీపావళికి ప్రపంచవ్యాప్త గుర్తింపు - ప్రధాని మోదీ




**న్యూఢిల్లీ, డిసెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) :** దీపావళిని యునెస్కో సాంస్కృతిక వారసత్వ జాబితాలో చేర్చడాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ పండగకు ఈ హోదా దక్కడంపై భారత దేశ ప్రజలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ప్రజలంతా సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారన్నారు. ఈ పండగ.. ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి పొందిందని ఆయన పేర్కొన్నారు. దీపావళికి ఈ హోదా దక్కడంపై బుధవారం తన

2 లో

## తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం..

### ఓటరుకు కీలక సూచన: ఎస్ఈసీ

**హైదరాబాద్, డిసెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్నాయని.. ఈ నేపథ్యంలో అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) రాణి కుముదిని సూచించారు. గురువారం హైదరాబాద్‌లో ఎస్ఈసీ రాణి కుముదిని విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవు తుంద న్నారు. ఈ తొలి దశలో 56,19,430 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్లతో ఈ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు.ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల విధుల్లో లక్ష మందికి పైగా సిబ్బంది పాల్గొనున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు 18 రకాల ఐడి కార్డులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏ రకమైన ఐడి కార్డును పోలింగ్ బూత్ అధికారులకు చూపించిన ఓటు వేయవచ్చునన్నారు. ఇక మంగవారం నుంచి ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వైన్ షాపులన్నీ మూసి వేసినట్లు చెప్పారు. అన్ని



జిల్లాల కలెక్టర్లకు మేజిస్ట్రియల్ పవర్స్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్ఈసీ వివరించారు.

రూ. 8 కోట్లు సీజ్: లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ

## ఓయూకు గుడ్ న్యూస్..

### సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) :** ఉస్మానియా వర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ(బుధవారం) సందర్శించారు. ఈ సందర్భంగా ఓయూకు రూ.1000 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేశారు. అలాగే, ఓయూ అభివృద్ధికి రూ.45 లక్షల చెక్కు అందజేశారు పూర్వ విద్యార్థులు.

2 లో



### మాధవరం వ్యాఖ్యలపై

## కవిత రియాక్షన్

**హైదరాబాద్, డిసెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) :** కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం ఆయన ఫ్రస్టేషన్‌ను బయట పెడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బుధవారం

2 లో



## గ్లోబల్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్..



**హైదరాబాద్, డిసెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) :** కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. ఇది గ్లోబల్ సమ్మిట్ కాదని.. భూములు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ సమ్మిట్ అంటూ వ్యాఖ్యలు చేశారు. అందాల పోటీల్లాగే, ఏఐ సమ్మిట్ లాగే.. గ్లోబల్ సమ్మిట్ కూడా అట్టర్ ఫ్లాప్ షో అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. పెట్టుబడుల కట్టు కథలు చెప్పి, కోట్లు ఖర్చు చేసి గ్లోబల్ సమ్మిట్‌ను అట్టర్ ఫ్లాప్ చేశారంటూ ఫైర్ అయ్యారు. గ్లోబల్ సమ్మిట్ పేరిట రియల్ ఎస్టేట్ స్కాంకు తెరతీశారంటూ మాజీ మంత్రి సంచలన ట్వీట్ చేశారు.

'విజన్ డాక్యుమెంట్‌లో విజన్ లేదు, దాన్ని చేరుకునే మిషన్

2 లో

### ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురు చూస్తున్నారు

**సిరిసిల్ల, డిసెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని.. అందుకోసం అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? అని వారు ఎదురు చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. బుధవారం

2 లో



## పీఎంఓలో 88 నిమిషాల సమావేశం



**డిసెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) :** పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మధ్య ప్రధానమంత్రి కార్యాలయంలో ( పీఎంఓ ) 88 నిమిషాల సుదీర్ఘ సమావేశం జరిగింది. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) సెక్షన్ 12(3) ప్రకారం.. చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్

2 లో

## మొరాకోలో ఘోర ప్రమాదం.. రెండు భవనాలు కూలి 19 మంది మృతి

వెల్లువెత్తిన నిరసనలు..

ఇక.. ఫెజ్ నగరంలో సుమారు రెండు నెలల క్రితం జీవన పరిస్థితులు క్షీణించడంతో.. పేదరికం నిరుద్యోగంప్రజాసేవల వైఫల్యంపై దేశవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. యువత చేపట్టిన ఈ నిరసనలు.. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకూ వ్యాపించాయి. దీంతో ఈ నిరసనలు హింసాత్మక ఘర్షణలుగా మారాయి. దీంతో అక్కడ చాలా మంది ఒక్కసారిగా రోడ్డున పడ్డారు.

ఇదిలా ఉండగా.. గత కొన్నేళ్లుగా ఆ దేశంలో భవనాలు కూలిపోయే ఘటనలు పునరావృతమవుతూనే ఉన్నాయి.

## పెళ్లి చేస్తామని నమ్మించి, ఇంటికి పిలిపించి.. యువకుడు దారుణ హత్య.!

ఈ విషయం తెలిసి ఇరువురినీ పలుమార్లు హెచ్చరించారు శ్రీజ తల్లిదండ్రులు. అయినా వినిపించుకోకపోవడంతో ఆగ్రహించిన యువతి తల్లిదండ్రులు.. పెళ్లి చేస్తామని నమ్మించి, మాట్లాడుకుందామని చెప్పి సాయిని ఇంటికి పిలిపించారు. దీంతో ఆ యువకుడు శ్రీజ నివాసానికి వెళ్లాడు. అక్కడికి వెళ్లగానే.. ఒక్కసారిగా యువతి కుటుంబ సభ్యులు అతడిపై దాడికి పాల్పడి హతమార్చారు. విషయం తెలుసుకున్న అమీన్‌పూర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం.. ఓటరుకు కీలక సూచన: ఎస్ఈసీ

పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత ఇప్పటి వరకు రూ. 8 కోట్ల నగదు సీజ్ చేశామని లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ మహేశ్ భగవత్ వెల్లడించారు. రూ. రెండున్నర కోట్ల విలువైన డ్రగ్స్, రూ. 2 కోట్ల క్యాష్, రూ. 3 కోట్ల విలువైన మద్యం సీజ్ చేశామన్నారు. 3,214 మందిపై ఎఫ్ఐఆర్, 31,428 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు వివరించారు. కొంత మంది వద్ద నుంచి ముందస్తు చర్యల్లో భాగంగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

తొలి విడతలో..

తొలి విడత ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రంతో తెర పడింది. ఈ తొలి విడత ఎన్నికల్లో మొత్తం 4,236 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడింది. వాటిలో 5 చోట్ల అసలు నామినేషన్లు దాఖలు కాలేదు. మరో 395 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. వీటి మినహా మిగిలిన 3836 సర్పంచ్ స్థానాలకు రేపు అంటే గురువారం ఎన్నికలు జరగనున్నాయి. ఈ తొలి విడత పోరులో మొత్తం 13,127 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం రూ. 175 కోట్ల నిధులను రేవంత్ ప్రభుత్వం కేటాయించిన సంగతి తెలిసిందే. అందులో రూ. 100 కోట్ల నిధులను ఇప్పటికే సర్కార్ విడుదల చేసింది.

మూడు దశల్లో పోలింగ్..

తెలంగాణలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికలు మొత్తం మూడు దశల్లో జరుగుతున్నాయి. తొలి దశ రేపు అంటే డిసెంబర్ 11న జరుగుతుండగా.. రెండో దశ డిసెంబర్ 14న, మూడో దశ డిసెంబర్ 17వ తేదీన పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి.

## ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురు చూస్తున్నారు

సిరిసిల్లలో కేటీఆర్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆటో డ్రైవర్లకు ఆత్మీయ భరోసా కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దేవుళ్ళ మీద ఒట్టేసి మరీ సీఎం రేవంత్ మోసం చేశాడని మండిపడ్డారు. రూ. 2 లక్షల రుణ మాఫీ కావాలంటే రూ. 50 వేల కోట్లు కావాల్సి ఉంటుందన్నారు.రూ. 12 వేల కోట్లతో కేవలం 25 శాతం మందికి మాత్రమే రుణ మాఫీ చేశారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఏమైనాయి సీఎం రేవంత్ రెడ్డి అంటూ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తాము ఇచ్చిన ఉద్యోగాలను నువ్వు ఇచ్చినట్లు చెప్పుకుంటావా? అని సీఎం రేవంత్ రెడ్డిపై ఈ సందర్భంగా కేటీఆర్ నిలదీశారు. అధికారంలోకి వచ్చి.. రెండేళ్లు అయినా ఇంకా అబద్దాలే చెబుతావా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 420 హామీలు ఇచ్చి.. ఒక్కటీ అమలు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ఈ పర్యటనలో ఇన్సురెన్స్ బాండ్లను కేటీఆర్ పంపిణీ చేశారు.

2023 ఏడాది చివరల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఇక పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల ఫలితాలతో ప్రతిపక్షానికి పరిమితమైంది. ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పలు హామీలు ఇచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా.. ఇంకా అమలు చేయడం లేదంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ వరుసగా విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే.

## పీఎంఓలో 88 నిమిషాల సమావేశం

(సీఐసీ) సహా 8 ఇన్ఫర్మేషన్ కమిషనర్ల ఖాళీలు, ఒక విజిలెన్స్ కమిషనర్ నియామకాలపై ఈ ఉన్నత స్థాయి కమిటీ చర్చించింది. ప్రస్తుతం సీఐసీలో 30,838 కేసులు పెండింగ్‌లో ఉండగా.. సెప్టెంబర్ 13వ తేదీ నుంచి సీఐసీ పదవి ఖాళీగా ఉంది. ఈ భేటీలో రాహుల్ గాంధీ మొత్తం 9 నియామకాలను వ్యతిరేకిస్తూ తన అభ్యంతరాన్ని లిఖితపూర్వకంగా సమర్పించారు. ప్రతిపక్ష నేత అభ్యంతరం వ్యక్తం చేయడం సాధారణమే అయినప్పటికీ.. ఈ భేటీ ఇంత సుదీర్ఘంగా జరగడం, అనేక కీలక నియామకాలపై చర్చ జరగడం రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తించిందికేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ).. కేంద్ర విజిలెన్స్ విభాగంలో కీలకమైన ఉన్నత పదవుల నియామకాలపై చర్చించడానికి వీరి మధ్య ఈ సమావేశం జరిగినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. మధ్యాహ్నం ఒంటి గంటకు పీఎంఓకు చేరుకున్న రాహుల్ గాంధీ.. 1.07 గంటలకు భేటీని ప్రారంభించారు. ఈ చర్చ మొత్తం 88 నిమిషాలు కొనసాగింది. రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.. గతంలో ప్రతిపక్ష ప్రతినిధులుగా హాజరైనప్పుడు కూడా నియామక ప్రక్రియలపై అభ్యంతరాలు లేవనెత్తినట్లు వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 13వ తేదీన హీరాలాల్ సమరియా పదవీ విరమణ చేసినప్పటి నుంచి.. చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ పదవి ఖాళీగా ఉంది. ప్రస్తుతం కేవలం ఇద్దరు ఇన్ఫర్మేషన్ కమిషనర్లు ఆనంది రామలింగం, వినోద్ కుమార్ తివారీ మాత్రమే కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు. సమాచార హక్కు చట్టం సెక్షన్ 12(3) ప్రకారం.. చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్, ఇన్ఫర్మేషన్ కమిషనర్ల నియామకానికి పేర్లను ఎంపిక చేయడానికి ముగ్గురు సభ్యుల సిఫార్సు కమిటీ ఉంటుంది. ఈ కమిటీకి ఛైర్మన్‌గా ప్రధానమంత్రి ఉంటారు. ప్రధాని నామినేట్ చేసిన ఒక కేంద్రమంత్రితోపాటు.. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు ఈ కమిటీలో ఉంటారు.

## ఓయూకు గుడ్ న్యూస్.. సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం

అనంతరం ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో సభ నిర్వహించారు. ఈ సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా ఉస్మానియా యూనివర్సిటీ వినిపించిందని తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించడానికి ఓయూకు వచ్చానని వివరించారు. గతంలో ముఖ్యమంత్రులను అడ్డుకున్న చరిత్ర ఉందని ప్రస్తావించారు. మీరు ఎందుకు ఓయూకు వెళ్లే ధైర్యం చేస్తున్నారని కొంతమంది తనతో అన్నారని గుర్తుచేశారు. మీరిచ్చే సూచనలు, మేధావులు ఇచ్చే సలహాలతో ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం అండగా ఉండాలనే ఓ ఆలోచనతో ఇక్కడకు వచ్చానని వ్యాఖ్యానించారు సీఎం రేవంత్‌రెడ్డి.

ధైర్యంతో కాదని.. విద్యార్థుల గుండెల నిండా ఉన్న అభిమానంతో ఆర్ట్స్ కాలేజీ వద్దకు వచ్చానని వ్యాఖ్యానించారు. తమ ప్రసంగాలు చదువుకొని కాదని.. తన మనసులో ఉన్నది చెప్పాలని ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. గుండెల నిండా అభిమానం నింపుకుని ఓయూకు వచ్చానని తెలిపారు. పురాతన యూనివర్సిటీలో ఉస్మానియా ఒకటని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీకి గొప్ప చరిత్ర ఉందని అభివర్ణించారు. ఇక్కడకు రావాలంటే ధైర్యం కాదని.. అభిమానం కావాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చదువు లేకున్నా ఆధిపత్యాన్ని సహించరని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

## గ్లోబల్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్..

లేదు, విజన్ డాక్యుమెంట్ కాదు.. 'విజన్ లెస్' డాక్యుమెంట్. క్యూర్, ప్యూర్, రేర్ అంటూ అంటున్న రేవంత్ రెడ్డి.. తెలంగాణను కొల్లగొడుతున్న చోర్. గ్లోబల్ సమ్మిట్‌లో ఎంవోయూల వెనుక చీకటి ఒప్పందాలు, అంకెల గారడీ తప్ప ప్రజలకు పనికొచ్చే పనులు ఏవీ లేవు. రెండేళ్లుగా కోట్లు ఖర్చు చేసి తిరిగిన దేశాలు, నిర్వహించిన సమ్మిట్స్ ద్వారా మొత్తం ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి? అందులో ఎన్ని కంపెనీలు గ్రౌండ్ అయ్యాయి? ఎంత మంది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయి.. దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి గురించి గ్లోబల్ సమ్మిట్ వేదికగా టోనీ బ్లెయిర్, సుబ్బారావు ఇచ్చిన కితాబు రేవంత్ రెడ్డికి చెంపపెట్టు. రేవంత్ రెడ్డి నిర్వహించింది గ్లోబల్ సమ్మిట్ లాగా లేదు, భూములు అమ్మకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ సమ్మిట్' అంటూ హరీష్ రావు ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

## ఎమ్మెల్యే మాధవరం వ్యాఖ్యలపై కవిత రియాక్షన్

మీడియాతో మాట్లాడుతూ.. ఆయన చేసిన అన్ని ఆరోపణలకు ఆధారాలతో సహా వివరణ ఇస్తానన్నారు. కూకట్‌పల్లిలో 15 ఏళ్లుగా ఉన్న సమస్యలనే తాను చెప్పానని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడిన మాటాలకు ఫీలయ్యేది లేదని... ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఐదు రోజుల పాటు హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తామని తెలిపారు. నేడు కంటోన్మెంట్‌లోని బోయినపల్లి గవర్నమెంట్ స్కూల్‌ను సందర్శించినట్లు చెప్పారు. మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా ఈ స్కూల్‌ను బాగు చేశారని.. కానీ కాంపౌండ్ వాల్, సీసీ కెమెరాలు లేవన్నారు. వాటిని తాము ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ స్కూల్లోనే అంగన్ వాడీని కూడా కలిపారని... కానీ అంగన్‌వాడీలో హెల్పర్లు లేరన్నారు. జనం బాటలో భాగంగా విద్య, వైద్యం మీద ఫోకస్ పెట్టామని వెల్లడించారు. స్కూల్స్, హాస్పిటల్స్‌లో మౌలిక వసతులు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నామన్నారు. ఇండ్లు, ఇళ్ల పట్టాలను లేని వారి సమస్యలు కూడా తెలుసుకుంటున్నామన్నారు. తమ వరకు చేయగలిగేది ఒక సంస్థగా చేస్తామని స్పష్టం చేశారు. టాప్ టెన్ విద్యార్థులకు జాగృతి తరఫున స్కాలర్ షిప్‌లు ఇస్తామని ప్రకటించారు.

ఏ జిల్లాకు వెళ్లినా ప్రజల నుంచి ఆదరణ, సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటోందన్నారు. ప్రజల సమస్యలను వీలైనంతగా పరిష్కరిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో తనను నిజామాబాద్‌కే పరిమితం చేశారని.. అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏం జరుగుతుందో చూడలేదన్నారు. తెలంగాణ వచ్చాక ఏం జరిగింది... ఏం జరగలేదన్నది జనం బాట కార్యక్రమం ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. తాము చేయగలిగేవి చేస్తామని... మిగిలిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. మంచిని మంచి, చెడును చెడు అనే అంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ప్రతిపక్షం పట్టించుకోవటం లేదని... పాలక పక్షం అసలే పట్టించుకుంట లేదని.. అందుకే జాగృతి జనం గళమై పనిచేస్తోందని కవిత పేర్కొన్నారు.

## దీపావళికి ప్రపంచవ్యాప్త గుర్తింపు: ప్రధాని మోదీ

ఎక్స్ ఖాతా వేదికగా ప్రధాని మోదీ స్పందించారు. ఈ పండగ.. మన సంస్కృతి, నైతికతలకు చాలా దగ్గరి సంబంధం కలిగి ఉంటుందని చెప్పారు. ఇది మన నాగరికతకు ఆత్మ వంటిదని ఆయన అభివర్ణించారు. ఈ పండగ ధర్మాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. యునెస్కో జాబితాలో చేరడం వల్ల ఈ పండగ మరింత ప్రజాదరణ పొందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీరాముడి ఆదర్శాలు మనకు శాశ్వతంగా మార్గనిర్దేశనం చేస్తుంటాయని ఈ సందర్భంగా ప్రధాని మోదీ వివరించారు.


ప్రతీ భారతీయుడికి గర్వకారణం: ఉపరాష్ట్రపతి

ఇక ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ఎంతో ఇష్టంగా జరుపుకునే దీపావళి పండగను యునెస్కో వారసత్వ జాబితాలో చేర్చడంపై భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సైతం స్పందించారు. ఈ పండగను యునెస్కో జాబితాలో చేర్చడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ పండగ ప్రపంచ గుర్తింపు పొందిందని తెలిపారు. ఇది ప్రతీ భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. దీపావళి కేవలం ఒక పండుగ మాత్రమే కాదని.. ఇది దేశాన్ని ఏకం చేసే.. ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించే నాగరికతగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అభివర్ణించారు. భారతదేశ బహుళ సాంస్కృతిక, సామాజిక ఐక్యతను సూచిస్తుందని తెలిపారు. అదే సమయంలో ఆశ, సామరస్యం, చీకటిపై కాంతి విజయంగా దీపావళిని ఆయన పేర్కొన్నారు. అధర్మంపై ధర్మం యొక్క శాశ్వత సందేశాన్ని కూడా ఇది తెలియజేస్తుందని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ వివరించారు.

ఇది సంతోషకర సమయం: రణధీర్ జైశ్వాల్

వెలుగులు విరజిమ్మే పండగ దీపావళి.. యునెస్కో వారసత్వ జాబితాలో స్థానం సంపాదించుకోవడంపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ స్పందించారు. ఇది సంతోషకరమైన సమయమని ఆయన పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ఈ పండగ ఒక ప్రతీక అని తెలిపారు. అంతేకాదు శ్రీరాముడు ఆయోధ్యకు తిరిగి వచ్చిన రోజు కూడా ఈ రోజే. ఈ నేపథ్యంలో ఈ పండగను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ గుర్తు చేశారు.

దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో బుధవారం జరిగిన కీలక సమావేశంలో యునెస్కో ప్రతినిధులు.. దీపావళిని వారసత్వ జాబితాలో చేర్చాలని నిర్ణయం తీసుకున్నారు. భారత్‌కు చెందిన 15 అంశాలు ఇప్పటికే వారసత్వ గుర్తింపు ఇచ్చిన విషయం విదితమే. ఈ జాబితాలో కుంభమేళా, కోల్‌కతా దుర్గా పూజ, గుజరాత్‌లోని గర్బా నృత్యం, యోగా, వేద పఠనం, రామలీల చోటు దక్కించుకున్నాయి. ఇంటాంజబుల్ కల్చరల్ హెరిటేజ్ సమావేశాన్ని భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి కావడం విశేషం.



## ఈ నెల 11వ తేదీ నుంచి శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి ఆలయంలో 3వ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ఏర్పాట్లు

**ఉప్పల్, డిసెంబర్ 10 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఎ లేఔట్ నందు స్వయంభుగా వెలసిన కాలభైరవ ఆలయంలో తృతీయ వార్షికబ్రహ్మోత్సవాలను స్వస్తిశ్రీ విశ్వవసునామ సంవత్సర మార్గశిర బహుళ సప్తమి గురువారము డిసెంబర్ 11 న బహుళ అష్టమి శుక్రవారం 12 న తృతీయ సంవత్సర బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. డిసెంబర్ 11న ఉదయం 5:35 ని,లకు సుప్రభాత సేవ అభిషేకం ఉ, 8-15 నిమిషాలకు గోపూజ యాగశాల ప్రవేశం, దీపారాధన, శ్రీ లక్ష్మీ గణపతి నవగ్రహ వాస్తు క్షేత్రపాలక యోగిని, అష్టకాలభైరవ మండప ఆరాధన సాయంత్రం 5-00 నుండి అష్ట భైరవ హోమం హారతి తీర్థ ప్రసాద వితరణ, డిసెంబర్ 12వ తేదీన ఉదయం 5:35కు సుప్రభాత సేవ అభిషేకము 8 15 లకు కాలభైరవహోవనము, బలి ప్రధానము, పూర్ణాహుతి, ప్రధాన కలశ సంప్రోక్షణ, ఉదయం 11-15 నిమిషములకు శివపార్వతి కళ్యాణము, బ్రాహ్మణ ఆశీర్వచనము, అన్న ప్రసాద వితరణ సాయంత్రం 5-00 గం,లకు గణపతి ఆరాధన, స్వామివారి పల్లకి సేవ జ్వాలాతోరణం హారతి ఆశీర్వచనం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ అత్యధిక సంఖ్యలో భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారి దర్శనం చేసుకుని కాలభైరవ ఆశీస్సులు పొ%శీ%దాలని అన్నారు ఈ సమావేశంలో ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు...



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ప్రశాంత వాతావరణంలో క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని ఏజీ చర్చిలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా ప్రారంభించారు.అనంతరం కేక్ ను కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జీసస్ ఆశీర్వాదం ప్రతి ఒక్కరి పై ఉండాలని, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, పాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరీమణులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌పై విపక్షాలవన్నీ అబద్ధాలే..



న్యూఢిల్లీ: పలు రాష్ట్రాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్నికల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ పై రాహుల్ గాంధీతో సహా విపక్షలు చేస్తున్న ఆరోపణలపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని అన్నారు. నెలల తరబడి ఎస్ఐఆర్‌పై అబద్ధాల

3లో


ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో....

## విద్యార్థులకు మానవ హక్కులపై అవగాహన



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : బీహెచ్ఈఎల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.కవిత అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ,గచ్చిబౌలి నుండి రాజనీతి శాస్త్ర విభాగం ఆచార్యులు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ హక్కులు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల ఉద్దేశించినవి. ప్రపంచంలో పౌర రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒడంబడిక పై అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ 10వ తేదీన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఒక అంశాన్ని ప్రాతిపదికగా తీసుకొని మానవ హక్కుల దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తుంది. ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 1948 డిసెంబర్ 10వ తేదీన 423(%×%) మానవ హక్కులపై తీర్మానానికి ఆమోదం తెలిపింది. అప్పటినుండి ప్రపంచ దేశాలన్నీ డిసెంబరు 10 నాడు మానవ హక్కుల దినోత్సవాన్ని పాటించడం ఆనవాయితీగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆచార్య సోమరాజు ఎస్.వి యూనివర్సిటీ తిరుపతి, అధ్యాపకులు మహమ్మద్ యూనస్, సయ్యద్ మక్సూద్, విద్యార్థులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, జనార్ధన్, పాలం శ్రీను, ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ పిఏ నగర్ లో అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ...



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : చందానగర్ డివిజన్ పరిధిలోని పిఏ నగర్ కాలనీలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, కర్తవ్యాన్ని ధర్మబద్ధంగా చేయాలని తెలిపేదే అయ్యప్ప తత్వం అని, మనలోని దుర్గుణాలను విడిచిపెట్టి సన్మార్గం వైపు నడిపించేదే అయ్యప్ప దీక్ష అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, నాయకులు రామచంద్ర, యశ్వంత్, రాహుల్ తో పాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో ఓటేస్తున్నారా..?

తెలంగాణలో గురువారం తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఇప్పటికే అధికారులు పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు. ఈ ఎన్నికలతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. గ్రామాల్లో పోటీపోటీగా జరుగుతున్న ఈ ఎన్నికలు హీట్ పెంచుతున్నాయి. ఈ క్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేశారు. ఇక ఎన్నికల అధికారులు ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఓటర్లకు పలు కీలక సూచనలు జారీ చేశారు.

ఓటర్ ఐడీ లేకపోతే ఏం చేయాలి..?

పంచాయతీ ఎన్నికల్లో ఓటువేయడానికి మీ దగ్గర ఓటర్ ఐడీ లేదా ఓటర్ స్లీప్ లేకపోయినా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. జస్ట్ ఓటర్ లిస్టులో మీ పేరు ఉంటే చాలు. అందులో మీ పేరు ఉండి మీ దగ్గర ఓటర్ కార్డు, ఓటర్ స్లీప్ లేకపోయినా మీరు ఓటు వేయొచ్చు. అందుకోసం మీరు కొన్ని ధృవీకరణ పత్రాలను అధికారులకు చూపించాల్సి ఉంటుంది. ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, బ్యాంక్ లేదా పోస్టాఫీస్ జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్‌లు, పెన్షన్ పత్రం, సర్వీస్ గుర్తింపు కార్డు, ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్, ఉపాధి హామీ జాబ్ కార్డ్, యూనిక్ డిసేబిలిటీ గుర్తింపు కార్డు వంటివి చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చు.

395 స్థానాలు ఏకగ్రీవం

కాగా తొలి విడతలో భాగంగా 395 స్థానాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఇక రెండో విడత ఎన్నికలకు సంబంధించి 495 స్థానాల్లో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇప్పటివరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశారు.



# గొల్లపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రచారం జోరు

### తెలంగాణ ఉద్యమకారుడు సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు

### గ్రామ ప్రజలు ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరిన తీగల పరశురాములు





**దేవరుప్పుల, డిసెంబర్ 10 (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా తీగల పరశు రాములు కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని డప్పు చప్పులతో కోలాట బృందంతో జై తెలంగాణ అంటూ, జై కేసీఆర్ అంటూ ,జై దయన్న నినాదాలతో భారీ ఎత్తున ర్యాలీతో గల్లి గల్లి తిరిగి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని గొల్లపల్లి గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తీగల పరశురాములు మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అవకాశం ఇవ్వాలని అందుకు మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పని చేసుకుంటూ, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీస్సులతో గ్రామ ప్రజలతో ఉంటూ గ్రామంలో మంచి చెడు చూసుకుంటూ ప్రజల మధ్యలో ఉంటూ అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామంలోని ఒక పని చేయలేదని అన్నారు. ఈ ఒక్క అవకాశం కత్తెర గుర్తుకు ఓటు వేసి గ్రామ ప్రజలు సర్పంచ్ గా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు .

# డివిజన్ ప్రజల విజ్ఞప్తులను దశలవారీగా పరిష్కరిస్తా : చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్, డిసెంబర్ 10 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలోని బస్తీల్లోని విజ్ఞప్తులను దశలవారీగా పరిష్కరిస్తానని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో వివిధ కాలనీల బస్తీల అసోసియేషన్ సభ్యులు మరియు బస్తి వాసులు డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది.

అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్ ప్రజల విజ్ఞప్తుల మేరకు వారు కోరిన విధంగా సిసి రోడ్లు ఓపెన్ నాళాలు సేవరేజ్ లైన్లు మరియు మంచినీళ్ల లైన్లో కొరకు వినీత్ పత్రాలు సమర్పించిన వారికి దశలవారీగా అన్ని పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# షాహి ఎక్స్పోర్ట్స్ మహిళా కార్మికుల మూడవరోజు నిరసన దీక్షకు మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ ఎస్ ప్రభాకర్ సంపూర్ణ మద్దతు

### -కార్మికుల హక్కులు సాధించేవరకు వారి కండగా ఉంటారు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్





**ఉప్పల్, డిసెంబర్ 10 ( నమస్తే హైదరాబాద్):** నాచారం పారిశ్రామిక వాడలోని షాహీ ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికుల నిరసన దీక్ష మూడో రోజు నిరసనకు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ సంపూర్ణ మద్దతు ప్రకటించి అండగా నిలిచారు. మూడో రోజు కూడా కార్మికుల మాద్దతుగా వారి మధ్యలోనే వుంటూ యాజమాన్యంతో చర్చలు జరిపినప్పటికీ స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం, యాజమాన్యం మహిళా కార్మికులపై అసభ్య పదజాలంతో దూశించడం, యాజమాన్యం చేస్తున్న దౌర్జన్యంలపై కార్మిక కమీషనర్ , జాతీయ మానవహక్కుల కమిషన్, మహిళా కమిషన్ దృష్టికి తీసుకోని వెళ్లడం జరిగింది. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్,తిరుపతి సత్యనారాయణ, తెలంగాణ సంపత్, రాజిరెడ్డి, క్రాంతికుమార్,పుప్పాల వెంకటేష్, రవీంద్ర సాగర్,మంజులవాని,కృష్ణారెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలియజేశారు.

వ్యాప్తి చేస్తున్నారని, అందర్నీ తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో బుధవారంనాడు జరుగుతున్న చర్చలో అమిత్‌షా మాట్లాడుతూ, రాహుల్ గాంధీ చేస్తున్న 'ఓట్ చోరీ' ఆరోపణలు కూడా ఎస్ఐఆర్‌ను తప్పుదారి పట్టించేవేనని చెప్పారు.ఈసీ రాజ్యాంగబద్ధ సంస్థ ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధమైన సంస్థ అని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనిచేసే సంస్థ కాదని అమిత్‌షా స్పష్టం చేశారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పాక్షికంగా జరపాల్సిన బాధ్యత ఈసీదేనని చెప్పారు. పార్లమెంటులో చర్చ ఎన్నికల సంస్కరణలకు ఉద్దేశించినప్పటికీ విపక్షాలు కేవలం ఎస్ఐఆర్‌పైనే దృష్టిసారించాయని, గత నాలుగు నెలలుగా ఎస్ఐఆర్‌పై అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని అన్నారు. మాజీ ప్రధాని దివంగత జవహర్ లాల్ నెహ్రూ హయాంలో 1952లో తొలి ఎస్ఐఆర్ జరిగిందని, ఆ తర్వాత కూడా నెహ్రూ, ఇందిరాగాంధీ సహా కాంగ్రెస్ పాలనలో పలుమార్లు ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించారని చెప్పారు. రాజ్యాంగ బాధ్యతలకు అనుగుణంగానే ఎన్నికల కమిషన్ ఎస్ఐఆర్ నిర్వహిస్తోందని వివరించారు.

# గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ఉంగరం గుర్తుకు ఓటు వేయాలి

## ఏల సుందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) :** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎలా సుందర్ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ నేతృత్వంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, కోలాటాలతో వాడవాడలా తిరిగి ఏల సుందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ కోరారు. గతంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గ్రామాల్లో చేసిన అభివృద్ధి మాత్రమే కనపడుతుందని తెలిపారు . ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం ఏ ఒక్క పని కూడా చేయలేదని అన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఏల సుందర్ ఏం పదవి లేకున్నా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కష్టాలు తెలుసుకొని. గ్రామాలలో రైతులు కోతులతో ఇబ్బంది పడుతుంటే రైతుల కష్టాలు తీసుకొని కోతులు పట్టించాడు. గ్రామంలోని ఎవరైనా చనిపోతే ఆర్థిక సాయం చేసినాడు. గ్రామానికి మరెన్నో సేవలు చేయాలని ముందుకొచ్చాడు. ఈ ఒక్క అవకాశం మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా జక్కుల గంగరాజు

## గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేయాలి

## గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా జక్కుల గంగరాజు ఫుట్ బాల్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జక్కుల గంగరాజు మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆశీస్సులతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఈ ఒక్క అవకాశం ఇవ్వండి మన గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా అని గ్రామ ప్రజలకు తెలియజేశారు. పేదలకు ఇండ్లు 200 ఉచిత విద్యుత్ మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం. వంటి హామీలను కాంగ్రెస్ ఇప్పటికే అమలు చేసి చూపించిందని. అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ఆశీస్సులతో అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని మాట ప్రకారం కట్టుబడి ఉంటానని గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రజల కోసం పనిచేస్తానని అన్నారు. ప్రజల కోసం సేవ చేయడం అదృష్టం ఒకసారి అవకాశం ఇవ్వాలని తెలిపారు. గ్రామాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరెన్నో తీసుకువస్తానని ప్రజలకు తెలియజేశారు. మీ అమూల్యమైన ఓటు ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# 2 గంటల వరకు మెట్రో, సిటీ బస్సులు,,,,

## ఇకపై అర్ధరాత్రి కూడా దర్జాగా తిరగొచ్చు

ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తోంది. అలానే హైదరాబాద్‌ను విశ్వ నగరంగా అభివృద్ధి చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ గ్లోబల్ వేదిక సాక్షిగా.. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజల కలలు, ఆకాంక్షల సాకారం చేసేందుకు 'తెలంగాణ రైజింగ్ %-%2047' విజన్ డాక్యుమెంట్?ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీనిలో భాగంగా దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రాన్ని భౌగోళికంగా మాత్రమే కాకుండా.. అభివృద్ధి ప్రామాణికంగా 3 విభిన్న జోన్లుగా (క్యూర్, ప్యూర్, రేర్) ఈ విజన్ డాక్యుమెంట్ విభజించింది.

గ్లోబల్ సమ్మిట్ వేదికగా మొత్తం 83 పేజీల డాక్యుమెంట్‌ను రాష్ట్ర ప్రజల ముందు ఉంచింది. ఇప్పటికే మెరుగైన మౌలిక సదుపాయాలతో.. ప్రపంచ స్థాయి ప్రధాన నగరాలతో పోటీ పడుతున్న తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరాన్ని ఇకపై.. 'నెట్-జీరో సిటీ'గా మార్చేందుకు రేవంత్ సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

పర్యాటక రంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన రేవంత్ సర్కార్.. గ్రామాల నుంచి నగరాల వరకు.. ఆలయం నుంచి అడవి వరకు.. ప్రతి దాన్ని అనుసంధానిస్తూ.. టూరిజం సర్క్యూట్లకు శ్రీకారం చుట్టబోతున్నది. దీని ద్వారా రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. స్థానిక కళలు, సంస్కృతిని.. విశ్వ వ్యాప్తం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న రేవంత్ సర్కార్ అందుకు తగ్గట్టుగా నిర్ణయాలు తీసుకుంది.

ఈక్రమంలో హైదరాబాద్‌ను దక్షిణ ఆసియాలోనే 'నైట్ టైమ్ క్యాపిటల్'గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీనిలో భాగంగా ఆర్టీసీ, మెట్రో రైలు వంటి వాటిని అర్ధరాత్రి 2 గంటల వరకు అందుబాటులో ఉంచేలా ప్రణాళికలు రెడీ చేస్తున్నారు. దీనిలో భాగంగా మాదాపూర్, ట్యాంక్‌బండ్, ఓల్డ్ సిటీ, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, విమానాశ్రయ ప్రాంతాలను నైట్ జోన్లుగా మార్చనున్నారు.

చార్మినార్ నుంచి గోల్కొండ వరకు వయా ట్యాంక్ బండ్ మీదుగా.. ' హైదరాబాద్ ఆఫ్టర్ డార్క్ మైల్' పేరుతో రాత్రి పూట నిర్వహించే బజార్లు, ఫుడ్ ఫెస్టివల్స్ నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు. అలానే తెలంగాణవ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రాంతాలను కలుపుతూ 27 ప్రత్యేక పర్యాటక ప్రదేశాలను గుర్తించారు. పర్యాటకుల సౌకర్యార్థం.. హోటల్ బుకింగ్స్, టికెట్లు, ప్రయాణం అన్నీ ఒకే కార్డుతో జరిగేలా 'తెలంగాణ పాస్' (యూనిఫైడ్ డిజిటల్ పాస్) తీసుకురానున్నారు. వీటితో పాటు ఆకాశం నుంచి సోమశిల, రామప్ప, నాగార్జునసాగర్, కాళేశ్వరం అందాలను చూసేందుకు హెలికాప్టర్ రూట్లను ఏర్పాటు చేయనున్నారు. భువనగిరిని.. 'రాక్ క్లైంబింగ్ డెస్టినేషన్'గా.. అమ్రాబాద్, కవ్వాల్ అడవుల్లో ఎకో ట్రయల్స్ ఏర్పాటు చేస్తారు. టైగర్ రిజర్వ్ జోన్లలోనూ రిసార్టులు రానున్నాయి.










# మూడో విడత లోకల్ బాడీ ఎన్నికల్లో 394 సర్పంచ్ స్థానాలపై పూర్తి ఏకగ్రీవం

రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో మూడో విడత పోలింగ్‌కు సన్నాహాలు పూర్తి చేశారు. ఈ విడతలో మొత్తం 4,158 సర్పంచ్ స్థానాలకు గాను 394 స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవంగా నిర్ణయించబడ్డాయి.మిగిలిన 3,752 సర్పంచ్ స్థానాల కోసం మొత్తం 12,640 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. అయితే, కొన్ని అనివార్య కారణాల వల్ల 11 సర్పంచ్ స్థానాలకు ఈసారి ఎన్నికలు రద్దయినట్టు అధికారులు వెల్లడించారు.సర్పంచ్ స్థానాల తో పాటు వార్డు స్థానాల ఎన్నికలు కూడా ఏకగ్రీవంగా నిర్ణయించబడినవి. మూడో విడతలో 36,434 వార్డు స్థానాల కోసం ఎన్నికలు జరగాల్సి ఉండగా, వీటిలో 7,916 స్థానాలు ఏకగ్రీవంగా పరిష్కారమయ్యాయి. మిగిలిన 28,406 వార్డు స్థానాల కోసం 75,283 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించనున్నారు. అయితే 112 వార్డు స్థానాలు ఈసారి ఎన్నికలకు దూరంగా ఉన్నాయి.ఈ గణాంకాలు మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో ప్రజల చురుకైన భాగస్వామ్యాన్ని, స్థానిక స్థాయిలో ప్రజాస్వామ్య ప్రక్రియ కాస్త ఎలా ముందడుగు వేస్తుందో స్పష్టంగా చూపిస్తున్నాయి.

# ఆ 14 గ్రామాల్లో ఇద్దరు సర్పంచ్‌లు, రెండు ఓట్లు....

## ఇంకా తెగని పంచాయతీ



ఆ 14 గ్రామాల్లో ఇద్దరేసి సర్పంచ్‌లు ఉంటారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు పరిపాలించే ఈ గ్రామాల్లో.. ప్రజలకు రెండు ఓటర్ ఐడీలు, రెండు రేషన్ కార్డులు ఉంటాయి. విద్యాబోధన రెండు భాషల్లో సాగుతుంది. విచిత్రమేంటంటే.. ఇద్దరు ముఖ్యమంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు వీరికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇదీ తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న 14 గ్రామాల పరిస్థితి. కుమురం భీం జిల్లాలో పరిధిలో ఈ గ్రామాలు ఉన్నాయి. ఇవి మా గ్రామాలంటే.. మావంటూ రెండు రాష్ట్రాలు వాదిస్తున్నాయి. తెలంగాణలో పంచాయతీ ఎన్నికల వేళ ఈ గ్రామాల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం.. మొదటి విడతలో డిసెంబర్ 11న ఈ గ్రామాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో భాగంగా ఈ గ్రామాల వారు మరో సర్పంచ్‌ను ఎన్నుకోనున్నారు. కాగా, ఈ ఏడాది జులైలో మహారాష్ట్ర రెవెన్యూ మంత్రి బావన్‌కులే ఈ వివాదాన్ని మళ్లీ తెరపైకి తెచ్చారు. ఈ గ్రామాలను మహారాష్ట్రలో విలీనం చేసే ప్రక్రియను ప్రారంభించామని ఆయన ప్రకటించారు. ఈ ప్రకటన తెలంగాణ నేతల ఆగ్రహానికి కారణం అయింది.

ఇదీ 14 గ్రామాల వివాదం..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కెరమెరి మండలంలోని ముకద్దంగూడ, కోట, అంతాపూర్, పరందోలి, గౌరీ, బోలాపటార్, లెండిగూడ, ఏసాపూర్, ఇంద్రానగర్, పద్మావతి, పాల్సగూడ, నారాయణగూడ, మహారాజ్ గూడ, శంకర్‌లోధి అనే 14 గ్రామాలు ఉన్నాయి. ఇవి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉండేవి. అయితే భౌగోళికంగా, సాంస్కృతికంగా ఆ ప్రాంతం తమకు అనుకూలంగా ఉందని మహారాష్ట్ర ప్రభుత్వం భావించింది. అనంతరం 1987లో ఈ 14 గ్రామాలను చంద్రపూర్ జిల్లాలోని జివితి తాలూకాలో కలిపేసింది. మహారాష్ట్ర చర్యతో ఈ గ్రామాల వివాదం ప్రారంభమైంది. దీంతో ఈ వివాదం పరిష్కారానికి సీకే నాయుడు కమిషన్ ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ అప్పటి ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలంగా రిపోర్ట్ ఇవ్వడంతో.. మహారాష్ట్ర సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

ఈ వివాదం సుప్రీం కోర్టులో ఉండటంతో.. 14 గ్రామాల్లో రెండు రాష్ట్ర ప్రభుత్వాల పాలన కొనసాగుతోంది. అయితే ఈ గ్రామాలకు చెందిన పూర్తి రెవెన్యూ రికార్డు తమ వద్దే ఉన్నాయని మహారాష్ట్ర చెబుతోంది. అంతేకాకుండా 1956లో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడినప్పుడు.. ఈ గ్రామాలు మహారాష్ట్రలో భాగంగా ఉన్నాయని వాదిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఈ గ్రామాలను పొరపాటున విలీనం చేసుకుందని చెబుతోంది. ఈ వాదనలతో తెలంగాణ ప్రభుత్వం విభేదిస్తోంది. ఈ వివాదం పరిష్కారానికి సీకే నాయుడు నివేదిక ఇచ్చారని.. దాని ప్రకారం ఈ గ్రామాలు తెలంగాణకే చెందుతాయని తేల్చిచెబుతోంది. ఈ వివాదంపై సుప్రీం ఏ తీర్పు ఇస్తుందో వేచి చూడాలి.

# నాకు ఇంగ్లీష్ రాదు..కానీ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న: రేవంత్ రెడ్డి

తనకు ఇంగ్లీష్ రాకపోయినా తెలంగాణను రెండేళ్లుగా బాగా పాలిస్తున్నానని రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే జర్మనీ, జపాన్, చైనా దేశాల ప్రజలకు ఇంగ్లీష్ రాకపోయినా ప్రపంచాన్ని ఏలుతున్నాయని చెప్పారు. చైనా సప్లైస్ ఆపివేస్తే అమెరికా ఒక గంట కూడా బ్రతకలేదని, అమెరికా చైనాకు భారీగా అప్పుపడి ఉందని పేర్కొన్నారు. ఆ అప్పు తీర్చలేకపోతే అమెరికాను చైనాకు అప్పగించాల్సి వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

# పరుగు తీయాలి

ఆయా శాఖల పని తీరుపై సుదీర్ఘ సమీక్ష

ప్రోగ్రెస్ రిపోర్ట్, 'సంతృప్తి' శాతాలతో ప్రజెంటేషన్

నిర్దిష్ట లక్ష్యాలు విధిస్తూ ఆదేశాలు

సంక్షేమం, అభివృద్ధి.. రెండూ జరగాల్సిందే

తగిన విధంగా ఆర్థిక వనరుల సమీకరణ

3 నెలల్లో ప్రజల్లో సంతృప్తి 80 శాతం కావాలి

15 రోజుల్లో ఫైలు క్లియర్ చేయాల్సిందే

మంత్రులు, కార్యదర్శులు ప్రజల్లోకి వెళ్లాలి

జనవరి 15 నుంచి ఫైళ్లన్నీ ఆన్‌లైన్‌లోనే






**నమస్తే హైదరాబాద్ :** వృద్ధి రేటు నుంచి ప్రజల్లో సంతృప్తి దాకా... ఆన్‌లైన్‌లోనే సేవల నుంచి పెండింగ్ ఫైల్స్ దాకా... కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల నుంచి ఆయా శాఖల్లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం దాకా... అనేక అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. బుధవారం సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులు, విభాగాల అధిపతులతో మూడుగంటలకుపైగా సమావేశమయ్యారు. 'మినీ కలెక్టర్ల సదస్సు' తరహాలో జరిగిన ఈ భేటీలో ఆయా శాఖలపై తన అభిప్రాయాలను సూటిగా చెబుతూ... స్పష్టమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. 'సుస్థిరాభివృద్ధి' లక్ష్యాలను గుర్తు చేస్తూ... ఆయా శాఖల 'ప్రోగ్రెస్' కార్డులను వారి ముందుంచారు. 18 నెలల పాలనలో ఏ శాఖ గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో వివరించారు. ఇక మాన్యువల్ ఫైల్స్ పెట్టడం కుదరదని... జనవరి 15 నుంచి పరిపాలన మొత్తం 'ఆన్‌లైన్'లోనే సాగాలని స్పష్టం చేశారు. జనవరి 15 తర్వాత 'వాట్సాప్ గవర్నెన్స్'లో మొత్తం 1200 సేవలు అందుబాటులోకి తెస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలు వాటిని వినియోగించుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. మంత్రులు, కార్యదర్శులు రోజుల తరబడి ఫైళ్లను పెండింగ్‌లో పెట్టడం కుదరదని... 15 రోజుల్లో 'క్లియర్' కావాలని తేల్చి చెప్పారు. ప్రస్తుతం ప్రజల్లో 69.98 శాతం సంతృప్తి రేటు ఉందని... ఇది మూడు నెలల్లో 80 శాతానికి చేరాలని మంత్రులు, కార్యదర్శులకు లక్ష్యం విధించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల కింద వచ్చిన నిధులు మురిగిపోయేందుకు వీల్లేదని... వాటికి సంబంధించి రాష్ట్ర వాటా నిధులను విడుదల చేసి ఉపయోగించుకోవాలని సీఎం స్పష్టం చేశారు. నిధులు ఖర్చుచేయక పోతే సంబంధిత మంత్రులు, కార్యదర్శులు వివరణ ఇవ్వాల్సి ఉంటుందని హెచ్చరించారు. సంక్షేమంతోపాటు అభివృద్ధి కూడా చేసి చూపిస్తామని ప్రజలకు హామీ ఇచ్చామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. దీనికి అనుగుణంగా ఆదాయం పెంచుకుని, ఆర్థిక వనరులను సమకూర్చుకోవాలని ఆర్థిక శాఖకు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అధిక వడ్డీకి అప్పులు తెచ్చిందని... కొన్ని రుణాలను రీషెడ్యూల్ చేసుకోగలిగితే మార్చి నాటికి వెయ్యి కోట్లు ఆదా అవుతుందని అంచనా వేశారు. ఈనెల 17, 18 తేదీల్లో జరిగే కలెక్టర్ల సదస్సులో ఆయా శాఖల లక్ష్యాలు, ప్రగతిపై చంద్రబాబు మరింత స్పష్టమైన, సవివరమైన సూచనలు చేయనున్నారు.

## వడ్డీలోనూ వైసీపీ బాదుడు

**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, డిసెంబరు 10 అప్పులు చేయడమే ధ్యేయంగా గత వైసీపీ ప్రభుత్వం అధిక వడ్డీలకు భారీ ఎత్తున రుణాలు చేసిందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఫలితంగా వడ్డీల రూపంలో ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని సీఎం చంద్రబాబు చెప్పారు. "గత పాలకుల నిర్లక్ష్యంతో సగటున 12 శాతం మేర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చారు. కొన్ని రుణాలను రీ-షెడ్యూలింగ్ ద్వారా మొదటి ఏడాదిలోనే రూ.512 కోట్ల మేర ఆదా చేయగలిగాం. వచ్చే మార్చి నాటికి రూ.1000 కోట్ల మేర ఆదా అవుతుంది. హెచ్‌వోడీలు జాగ్రత్తగా వ్యవహరిస్తే ప్రజాధనం వృథా కాకుండా నిలువరించే అవకాశం ఉంది. మొత్తంగా అప్పులపై రూ.7 వేల కోట్లు ఆదా అవుతుందని అంచనా. గత పాలనలో ఏపీ బ్రాండ్ పడిపోవడం వల్ల అదనంగా వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పుడు వాటన్నింటినీ 'రీ-షెడ్యూల్' చేసి ప్రజాధనాన్ని కాపాడుతున్నాం. ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం రావడంతో పాటు, వాళ్లకు సంతృప్తి కలిగించేలా ప్రభుత్వ శాఖలు పనిచేయాల్సిందే. అంతా కలిసి పనిచేస్తే 3 నెలల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చే అవకాశం ఉంది." అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# డెడ్‌లైన్ జనవరి 15 జిల్లా స్థాయిలోనూ ఈ-ఆఫీస్ ఫైల్సే

**మాన్యువల్‌గా పెడితే చర్యలు తప్పవు**

**ఫైళ్ల క్లియరెన్స్ సగటున 15 రోజుల్లో పూర్తి కావాలి**

**కేటాయించిన బడ్జెట్‌తోనే సరిపెట్టుకోవాలి**

**అదనపు నిధులు ఇవ్వడానికి ఆర్థిక పరిస్థితి మెరుగుపడలేదు: చంద్రబాబు**



అమరావతి, డిసెంబరు 10 : ప్రభుత్వ పరిపాలన మొత్తం జనవరి 15లోగా ఆన్‌లైన్ కావలసిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు డెడ్‌లైన్. విధించారు. రాబోయే మూడు నెలల్లో ప్రజల్లో సంతృప్తి స్థాయి 80 శాతానికి చేరుకోవాలని టార్గెట్ పెట్టారు. 'రాజ్యాంగాన్నే అనేక సార్లు సవరించుకున్నాం. పరిపాలనలో బిజినెస్ రూల్స్ ఎందుకు సవరించకూడదు? కొందరు అధికారులు ఫైళ్లు త్వరగా పరిష్కరించడం లేదు. పైగా ఉన్న ఫైళ్లనే కిందకూ పైకీ తిప్పుతూ కొత్త ఫైళ్లు సృష్టిస్తున్నారు. అందుకే బిజినెస్ రూల్స్‌లో మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం కమిటీని నియమించి సవరణలు చేద్దాం' అని చెప్పారు. ఫైళ్ల క్లియరెన్సు, ప్రభుత్వ శాఖల పనితీరుపై పాజిటివ్ రేటు, డేటా లేక్, వాట్సాప్ గవర్నెన్స్‌పై బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో ఆయన కీలక సమీక్షలు జరిపారు. ఐటీ కార్యదర్శి కాటమనేని భాస్కర్ మంత్రులు, సెక్రటరీలు, కలెక్టర్లు, హెచ్‌వోడీల ఫైళ్ల క్లియరెన్స్ డేటా మొత్తాన్ని ఆయన ముందుంచారు. దానిని పరిశీలించిన చంద్రబాబు.. వారందరికీ క్లాసు తీసుకున్నారు. రోజుల తరబడి ఫైళ్లు పెండింగ్ పెట్టడం ఏమిటని నిలదీశారు. రాష్ట్ర స్థాయిలోనేగాక జిల్లా స్థాయిలోనూ ఎక్కడా మాన్యువల్ ఫైళ్లు ఉండకూడదని, జిల్లాల్లో ఈ-ఆఫీస్ ఫైల్స్ మాత్రమే ఉపయోగించాలని స్పష్టంచేశారు. జనవరి 15లోగా ఆన్‌లైన్ చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. విజిలెన్స్ కేసులు ఉపసంహరించాలని వచ్చిన విన్నపాలకు సంబంధించిన ఈ-ఆఫీస్ ఫైళ్ల క్లియరెన్స్‌లో సమస్యలు వస్తున్నాయని భాస్కర్ తెలిపారు. మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి(రవాణా), కొల్లు రవీంద్ర(ఎక్సైజ్, గనులు), నాదెండ్ల మనోహర్ (పౌరసరఫరాలు)కు సంబంధించిన ఈ-ఆఫీస్ లాగిన్‌లో విజిలెన్స్ కేసుల ఫైళ్లు ఎక్కువగా ఉంటున్నాయని.. అలాగే ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వద్ద డబ్బులకు సంబంధించిన ఫైళ్లు అధికంగా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు.

దీనిపై చంద్రబాబు స్పందిస్తూ.. విజిలెన్స్ కేసుల ఫైళ్లు, సాధారణ ఫైళ్లను వేర్వేరు చేయాలని ఆదేశించారు. 'రేపు నేను మంత్రులందరినీ పిలిచి, దీనిపై సమీక్ష చేసి.. పూర్తిస్థాయిలో గైడ్‌లైన్స్ ఇస్తాం. మంత్రి, సెక్రటరీ, కలెక్టర్ ప్రతి ఒక్కరూ పాటించాల్సిందే. 15 రోజులకు మించి ఎవరి వద్దా ఫైళ్లు ఉండడానికి వీల్లేదు. పయ్యావుల వద్ద 11 రోజులుంటున్నాయి' అని తెలిపారు. ప్రజలు ఆఫీసుల చుట్టూ ఎందుకు తిరగాలని ప్రశ్నించారు. ఉదాహరణకు ఒక రిజిస్ట్రేషన్ జరిగిన తర్వాత మళ్లీ ఆ డాక్యుమెంట్ల కోసం జనం ఆఫీసుకు రాకూడదని.. పోస్టు ద్వారా మనమే వాటిని ఇంటికి పంపాలని తెలిపారు. సీఎం ఇంకా చెప్పారంటే..

నిధులపై సెన్సిటివ్‌గా ఆలోచించాలి..

ప్రతి శాఖ అధికారులూ తమ శాఖకు కేటాయించిన బడ్జెట్‌లోనే ఖర్చు పూర్తి చేసుకోవాలి. క్షేత్ర స్థాయిలో సిబ్బంది జాప్యం చేస్తుంటే కార్యదర్శులదే బాధ్యత. క్రియాశీలంగా ఉన్న సెక్రటరీలు ఒకట్రెండు రోజుల్లోనే క్లియర్ చేస్తున్నారు. సెక్రటరీల్లో యువరాజ్ ఒక్కడే ఆలస్యంగా చేస్తున్నారు. గిరిజన సంక్షేమ శాఖలో ఫైళ్ల క్లియరెన్స్‌కు 12 రోజులు తీసుకుంటున్నారు. సాంఘిక సంక్షేమం, ఐ అండ్ ఐ శాఖలు కూడా 11 రోజుల చొప్పున తీసుకుంటున్నాయి. చేనేత, టెక్స్‌టైల్స్ కమిషనర్ రేఖారాణికి వచ్చే ఫైళ్లే తక్కువ. అయినా 11 రోజులు ఎందుకు తీసుకుంటున్నారు? క్లియరెన్సులో చివరిలో ఉండే ప్రతి ఒక్కరూ ఇకపై ప్రతి సమావేశంలో వివరణ ఇవ్వాల్సి వస్తుంది. లీడర్ ఆన్‌లైన్‌లో వర్క్ చేస్తే అందరూ అదే ఫాలో అవుతారు. కాబట్టి ప్రతి ఒక్కరూ స్మార్ట్ వర్క్ చేయాలి. సాయంత్రం 5 తర్వాత ఎవ్వరూ పని చేయాల్సిన అవసరం కూడా లేదు.

జిల్లాల్లో పర్యటించాలి

వచ్చే 3 నెలల్లో సంతృప్త స్థాయి 80 శాతానికి చేరుకోవాలని టార్గెట్ ఫిక్స్ చేశాం. కొన్ని శాఖలు 90 శాతానికి చేరుకోవాలి. మంత్రులు, సెక్రటరీలు క్షేత్రస్థాయి పర్యటనలు పెంచాలి. ప్రజల్లో సంతృప్త స్థాయి పెంచడానికి మీరు చేయాల్సిన పని ఇదే. ఇక్కడే కూర్చుని మాట్లాడితే పాజిటివ్ రేటు పెరగదు. మంత్రులందరూ క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లాల్సిందే. 3 నెలల్లో ప్రతి ఒక్కరూ పనితీరు మెరుగుపరచుకోవాలి.

పెన్షన్ పంపిణీ భేష్

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లపై దృష్టి పెట్టాం. వాటి పంపిణీ బాగుంది. వినూత్నంగా చేస్తున్నాం. పెన్షన్ పంపిణీలో అవినీతి లేదని 90% మంది, ఇంటి వద్దనే ఇస్తున్నారని 93% మంది చెప్పారు. అధికారుల ప్రవర్తనపై సంతృప్తి 83 శాతానికి వచ్చింది. ఇది 90 శాతం దాటాలి. అన్న క్యాంటీన్ల విషయంలో పాజిటివ్ రేటు కొద్దిగా తగ్గుతోంది. వరుసగా 86, 81, 80కి వచ్చారు. ఈ రెండూ బాగా చేస్తున్నారు. కొన్ని శాఖలు సరిగా పని చేయడం లేదు. ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదు.

సర్వే వివరాలు..

16 శాఖలకు సంబంధించి 21 అంశాలపై సర్వే చేస్తున్నామని సమాచార-పౌరసంబంధాల కమిషనర్ విశ్వనాథన్ సీఎంకు తెలిపారు. 'ప్రజల్లో సంతృప్త స్థాయి 71.57% ఉంది. త్రైమాసికాలవారీగా చూస్తే ఇప్పుడు 75 శాతం ఉంది. 80 శాతం పాజిటివ్ రేటు లక్ష్యంగా పనిచేస్తున్నాం. అన్న క్యాంటీన్లకు సంబంధించి చిత్తూరు జిల్లా 84.6 శాతంతో ముందుంది. 77 శాతంతో కర్నూలు చివరి స్థానంలో ఉంది. పంచాయతీరాజ్‌లోని సాలిడ్ వేస్ట్ మెనేజ్‌మెంట్‌లో గుంటూరులో సంతృప్తి 72.7% ఉండగా.. అన్నమయ్య జిల్లాలో 49.5 శాతమే. రేషన్ తీసుకునేవారి సంఖ్య 70.7 నుంచి 82 శాతానికి పెరిగింది. నాణ్యతపై 80.5 శాతం సంతృప్తి పెరిగింది' అని చెప్పారు.

దీపం-2లో గ్యాస్ డెలివరీ బాయ్ ప్రవర్తన 81 శాతానికి పెరిగింది. డబ్బులు డిమాండ్ చేయడం లేదని 60.3 శాతం మంది చెప్పారు. ఈ విషయంలో కృష్ణాలో సంతృప్తి ఎక్కువగా ఉంది. కర్నూలులో తక్కువుంది.

బహిరంగ ప్రదేశాల్లో మహిళలకు ఇబ్బంది ఉందా అంటే లేదన్న వారు 71 శాతం నుంచి 80 శాతానికి పెరిగారు. పోలీసు స్పందనపై సంతృప్తి 68 శాతానికి పెరిగింది. రాష్ట్రంలో గంజాయి తగ్గిందా అని అడుగగా.. లేదన్నవారు 79 శాతానికి పెరిగారు. డ్రగ్స్ విషయంలో పోలీసు స్పందన 62 శాతానికి పెరిగింది. ఆలయాల్లో దర్శనం సంతృప్త స్థాయి 71 శాతానికి పెరిగింది. గత నెలలో 76 శాతం ఉంది.

రెవెన్యూ విభాగంలో.. ఎఫ్ లైన్ కట్టిన వెంటనే నోటీసు వస్తోందా లేదా అని ప్రశ్నించగా 71 శాతం మంది వస్తోందని చెప్పారు. డబ్బులు అడగడం కూడా 75.7 శాతానికి తగ్గిపోయింది. కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని 55 శాతం మంది చెప్పారు. సర్వే సర్టిఫికెట్ ఇస్తున్నారని 55 శాతం మందే చెప్పారు. మ్యుటేషన్లపై క్షేత్రస్థాయికి వచ్చి విచారణ చేస్తున్నారని 65 శాతం మంది చెప్పారు.

# సీఐసీ నియామకంపై రాహుల్ అసమ్మతి నోట్

**కమిషనర్ల నియామకాలపై ఎటూ తేల్చని కమిటీ భేటీ!**

**కేంద్రం ప్రతిపాదించిన పేర్లపై రాహుల్‌గాంధీ అసంతృప్తి**

**సమావేశంలో పాల్గొన్న ప్రధాని, హోంమంత్రి**

ముఖ్య సమాచార కమిషనర్‌తోపాటు 8 మంది కమిషనర్ల పోస్టులు ఖాళీ.. పెండింగ్‌లో 30 వేలకు పైగా కేసులు!న్యూఢిల్లీ, డిసెంబరు 10 : కేంద్ర సమాచార కమిషనర్ల నియామకంపై బుధవారం ఏర్పాటైన కేంద్ర కమిటీ సమావేశం ఏ నిర్ణయం తీసుకోకుండానే ముగిసింది. కేంద్ర సమాచార కమిషన్లో ఖాళీగా ఉన్న ముఖ్య సమాచార కమిషనర్(సీఐసీ) పోస్టుతోపాటు మరో 8 మంది కమిషనర్లు, ఒక విజిలెన్స్ కమిషన్ సభ్యుడిని ఈ కమిటీ నియమించాల్సి ఉంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సభ్యులుగా ఉన్న ఈ కమిటీ బుధవారం పార్లమెంటులోని ప్రధాని చాంబర్‌లో భేటీ అయ్యింది. దాదాపు గంటన్నర సాగిన వారి సమావేశం సమాచార కమిషనర్ల నియామకంపై ఎటూ తేల్చకుండానే ముగిసింది. ఇందులో పాల్గొన్న రాహుల్‌గాంధీ నియామకాలపై తన అసమ్మతి నోట్‌ని ఇచ్చినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. కాగా ప్రధాని నేతృత్వంలోని సమాచార కమిషనర్ల నియామక కమిటీ ఈ నెల 10వ తేదీన సమావేశమై నియామకాలపై నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర ప్రభుత్వం ఈ నెల 1వ తేదీనే సుప్రీంకోర్టుకు తెలియజేసింది. కాగా కాంగ్రెస్ గతంలోనూ(2020) సీఐసీ నియామక ప్రక్రియను తప్పుబట్టింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా ఈ ప్రక్రియ చేపడుతున్నారని ఆరోపించింది. కేంద్ర సమాచార కమిషన్ వద్ద ప్రస్తుతం 30,838 కేసులు పెండింగ్‌లో ఉండగా



కేవలం ఇద్దరు కమిషనర్లు ఆనంది రామలింగం, వినోద్ కుమార్ తివారి మాత్రమే అందుబాటులో ఉన్నారు. సీఐసీగా ఉన్న హీరాలాల్ సమారియాకు 65 ఏళ్లు నిండడంతో సెప్టెంబరు 13వ తేదీన పదవీ విరమణ చేశారు. కాగా, సీఐసీ నియామకంపై ప్రధాని మోదీ, రాహుల్‌గాంధీ 88 నిమిషాలపాటు భేటీ కావడంపై పార్లమెంటు కారిడార్లలో ఎంపీల మధ్య పెద్ద ఎత్తున చర్చ సాగింది. రాహుల్‌గాంధీ బయటకు వచ్చాకగానీ.. వారికి ఈ సమావేశం కేవలం సీఐసీ నియామకంపైనే కాదని, మరో 8 మంది సమాచార కమిషనర్లతోపాటు ఒక విజిలెన్స్ కమిషనర్ నియామకంపైజరిగిందన్న విషయం తెలియలేదు. ఆ నియామకాలన్నిటిపై రాహుల్ తన అభ్యంతరాలను రాతపూర్వకంగా తెలియజేశారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

# తెలంగాణలో దళితుల భూమి హక్కులు.. సీఎం రేవంత్‌కు తెలిసిన పరిష్కారాలు, గత పాలకుల మీద మండిపాటు

ఔరంగాబాద్ యూనివర్సిటీ (%ాఖ%)లో జరిగిన సభలో తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తన ప్రభుత్వం దళితులు, వెనుకబడిన వర్గాల పట్టిన చీడ, పీడను త్వరగా తీర్చడానికి కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణలో భూమి అసమానతలు, సామాజిక అన్యాయాలు ఎంత మొత్తంలో ఉన్నాయో అందరికీ తెలిసిందే, కానీ మా ప్రభుత్వం దీనికి శాశ్వత పరిష్కారాలు చూపిస్తుందని ఆయన ధైర్యంగా ప్రకటించారు. గత పదేళ్లలో జరిగిన అణచివేతలు, భూమి దళితులకు అందకపోవడం వంటి సమస్యలు మా దృష్టిలో ఉన్నాయని, వీటిని వదిలించడానికి మార్గాలు తెలుసుకున్నామని రేవంత్ రెడ్డి మాటల్లో స్పష్టత చెప్పారు. ఈ సభలో ఆయన మాటలు విద్యార్థులు, దళిత సంఘాల నుంచి మంచి స్వాగతం పొందాయి.

ప్రస్తుత ప్రభుత్వం వద్ద భూములు పంచడానికి తగిన స్థిరాలు లేకపోవడం గురించి విమర్శలు వచ్చినప్పటికీ, సీఎం రేవంత్ రెడ్డి దానికి తీవ్రంగా ప్రతిస్పందించారు. గత పాలకులు వందల ఎకరాల్లో ఫామ్‌హౌసులు, ఆడంబరాలు కట్టుకున్నప్పటికీ, దళితులకు కేవలం మూడు ఎకరాల భూమి కూడా ఎందుకు పంచలేదని ఆయన మండిపడ్డారు.



ఈ అసమానతలు తెలంగాణ సామాజిక న్యాయానికి అడ్డంకిగా నిలిచాయని, మా ప్రభుత్వం భూమి సంస్కరణల ద్వారా దీన్ని సరిచేయాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో గత పాలకుల మీద ఆరోపణలు చేస్తూ, ప్రస్తుతం మేము చేస్తున్న కృషి దళితుల హక్కులను బలోపేతం చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

విద్యా వ్యవస్థలో ఇంగ్లీష్ భాష ప్రాధాన్యత గురించి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ఇంగ్లిష్ రాకపోయినా ఏమీ సమస్య లేదని, నాలెడ్జ్ మరియు కమిట్మెంట్ ఉంటే ఎంతో సాధ్యమని పేర్కొన్నారు. తెలంగాణ యువతకు భాషా అడ్డంకులు మాత్రమే కాకుండా, నిజమైన జ్ఞానం, కట్టుబాటు దృక్పథం ముఖ్యమని ఆయన ఒత్తిడి చెప్పారు. ఇంగ్లిష్ లేకపోతే కూడా విజయం సాధించడం సాధ్యమేనని, దీన్ని ఆధారంగా చేసుకుని మా విద్యా విధానాలు రూపొందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మాటలు %ాఖ% విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాయి, భాషా భేదాలకు అతీతంగా పోరాట ఆత్మకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రోత్సహించాయి.

జర్మనీ, జపాన్, చైనా వంటి దేశాల్లో కూడా ఇంగ్లిష్ భాష ప్రధానం కాకపోయినా, అవి ప్రపంచంలో ముందుంచుకున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ఉదాహరణలు చెప్పారు. ఈ దేశాల్లో స్థానిక భాషలు, కఠిన కమిట్మెంట్, ఆవిష్కరణలు వల్ల విజయం సాధించాయని, తెలంగాణ యువత కూడా అలాగే మారాలని ఆయన సూచించారు. మా ప్రభుత్వం భాషా వైవిధ్యాన్ని గౌరవిస్తూ, నాలెడ్జ్ ఆధారిత విద్యను ప్రోత్సహిస్తుందని రేవంత్ రెడ్డి మాటలు ముగించారు. ఈ సభ మొత్తం తెలంగాణలో సామాజిక, విద్యా మార్పులకు కొత్త దిశానిర్దేశం చేసినట్టుగా కనిపించింది.

# తోలుకోడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు జాతీయస్థాయి గుర్తింపు..!




**నమస్తే హైదరాబాద్ :** :మండలం చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తోలుకోడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు జాతీయస్థాయి నుండి నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ టీం నవంబర్ ఒకటవ తారీఖున తొలుకోడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లోని 7 మాండటరీ సర్వీస్ ప్యాకేజ్ ను అస్సెస్ చేశారు. నేషనల్ క్వాలిటీ స్టాండర్డ్స్ కి తగిన విధంగా తోలుకోడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను మైంటైన్ చేస్తున్నారని సెంట్రల్ టీం అస్సెసర్స్ ధృవీకరించారు. పర్ఫామెన్స్ అండ్ మెయింటెనెన్స్ పరంగా 100 శాతానికి 91.68% తోలుకోడు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ మరియు అక్కడి ఆరోగ్య సిబ్బంది తమ విధులను శ్రద్ధతో అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తున్నారని సెంట్రల్ టీం ధ్రువీకరించారు. ఈ సందర్భంగా తోలుకోడు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లోని ఆరోగ్య సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కంది షీలోని ఏఎన్ఎం విజయ ఆశా కార్యకర్తలు నాగమణి కుమారి తమ జిల్లా (ఎన్టీఆర్) డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా.సుహాసిని మరియు %ఖామీ% డా.నవీన్ గార్ల మార్గదర్శకాల ప్రకారం చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు అయిన డాక్టర్ ప్రియాంక ,డాక్టర్ అరుణ ,డాక్టర్ సునీల్ కుమార్ ,డాక్టర్ యోచన, మరియు క్వాలిటీ మేనేజర్ సంకీర్తన గార్ల ప్రోత్సాహంతో మా యొక్క విధులను అంకితభావంతోనే మెయింటైన్ మరియు పర్ఫార్మ్ చేస్తున్నామని తమ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుహాసిని గారికి మరియు చంద్రాల పిహెచ్సి వైద్యాధికారులకు క్వాలిటీ మేనేజర్ సంకీర్తన కు తమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# డ్రోన్ సిటీలో పెట్టుబడులు పెట్టండి

**అసెంబ్లింగ్, టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు చేయండి**
**గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్‌కు లోకేశ్ విజ్ఞప్తి**
**విశాఖలో గూగుల్ డేటా సెంటర్ పనులపై చర్చ**
**అమెరికాలో ఐటీ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో భేటీ**
**ఏపీలో ఏటీఎంపీ యూనిట్ ఏర్పాటు చేయండి**
**ఇంటెల్ ఐటీ సీటీవో శేష కృష్ణపురతో భేటీలో లోకేశ్**
**లోకేశ్ ప్రతిపాదనలకు టెక్ దిగ్గజాల సానుకూలత**
**మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన**
**శాన్‌ఫ్రాన్సిస్కో బే ఏరియా కౌన్సిల్ భేటీలో లోకేశ్**





**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, డిసెంబరు 10: రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సా?ధించేందుకు, టెక్నాలజీ పరంగా ఏపీని ప్రగతి పథంలో నడిపేందుకు మంత్రి లోకేశ్ ప్రపంచ దిగ్గజ టెక్ కంపెనీల ముఖ్య ప్రతినిధులతో భేటీ అయ్యారు. అమెరికా, కెనడా పర్యటనలో ఉన్న ఆయన బుధవారం.. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్‌తో పాటు ఇంటెల్, ఎన్‌విడియా, అడోబ్, జూమ్ తదితర సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో సుందర్ పిచాయ్‌తో సుమారు 2 గంటలపాటు భేటీ జరిగింది. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు ముందుకు వచ్చినందుకు గూగుల్ ఉన్నతస్థాయి బృందానికి ఈ సందర్భంగా లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. విశాఖలో ఏఐ డేటాసెంటర్ ప్రాజెక్టు పనులను ప్రారంభించడంపై చర్చించారు. ఏపీలో రాబోయే డ్రోన్ సిటీ ప్రాజెక్టులో డ్రోన్ అసెంబ్లింగ్, కాలిబ్రేషన్, టెస్టింగ్ యూనిట్‌లను ఏర్పాటు చేయాలని, విస్ట్రాన్ న్యూ వెబ్ కార్పొరేషన్ ద్వారా డేటా సెంటర్-సర్వర్ తయారీ ఎకో సిస్టమ్‌ను ప్రోత్సహించాలని సుందర్ పిచాయ్‌కి విజ్ఞప్తి చేశారు. పిచాయ్ మాట్లాడుతూ.. భారత్‌లో క్లౌడ్ రీజియ న్ల విస్తరణతో పాటు 'గూగుల్ ఫర్ స్టార్టప్స్ యాక్సిలరేటర్' కార్యక్రమం ద్వారా స్టార్టప్‌లకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఏపీ ప్రతిపాదనలపై సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు. శాంటాక్లారాలోని ఇంటెల్ సంస్థ కేంద్ర కార్యాలయంలో ఇంటెల్ ఐటీ విభాగం సీటీవో శేష కృష్ణపురతో లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలో ఇంటెల్ ఉత్పత్తుల కోసం అసెంబ్లింగ్, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్(ఏటీఎంపీ) యూనిట్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఏపీ నెక్ట్స్ జెన్ టెక్నాలజీ నాయకత్వం సాధించే సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. 'ఇంటెల్-అమరావతి ఏఐ రిసెర్చి సెంటర్'ను శ్రీసిటీ ట్రిపుల్ ఐటీ లేదా ఐఐటీ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు.

**ఏఐ శిక్షణకు మద్దతు ఇవ్వండి**

గేమింగ్, చిప్ డిజైనింగ్, జీపీయూ మాన్యుఫ్యాక్చరింగ్‌లో అంతర్జాతీయస్థాయిలో అగ్రగామి సంస్థ అయిన ఎన్‌విడియా వైస్ ప్రెసిడెంట్ (ఎంటర్‌ప్రైజ్ అండ్ క్లౌడ్ సేల్స్) రాజ్ మిర్‌పూరి తో జరిగిన భేటీలో లోకేశ్ మాట్లాడుతూ.. ఏపీలో ఏఐ నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల బలోపేతానికి సహకారం అందించాలని కోరారు. ఏపీలో ఏఐ నైపుణ్యాలు, రియల్ టైమ్ గవర్నెన్స్ ఏఐ చాట్‌బాట్ వ్యవస్థను ప్రారంభించామని, ప్రభు త్వ అధికారులకు ఏఐ శిక్షణ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. విద్యార్థులు, పరిశోధకులకు క్వాంటమ్ సిమ్యులేటర్లు అందించేందుకు ఏపీ విశ్వవిద్యాలయాలు, ఆర్అండ్‌డీ సంస్థలతో పైలట్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలన్నారు. భారతదేశంలో డీప్‌టెక్ స్టార్టప్‌ల కోసం ఎన్‌విడియా 850 మిలియన్ డాలర్లకుపైగా నిధులను ప్రకటించిందని, వాటిని ఏపీలోని డీప్‌టెక్ స్టార్టప్‌ల్లో పెట్టుబడులు, మెంటారింగ్ కోసం అనుసంధానించాలని లోకేశ్ కోరారు. గతంలో ఏపీ ప్రభుత్వంతో ఎన్‌విడియా చేసుకున్న అవగాహన ఒప్పందాన్ని త్వరగా అమలు చేయాలని కోరారు.

అడోబ్ సీఈవో శంతను నారాయణన్‌తో జరిగిన భేటీలో.. విశాఖలో అడోబ్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్(జీసీసీ) ఏర్పాటు చేయాలని లోకేశ్ కోరారు. శంతను డైరెక్టర్‌గా ఉన్న ఫైజర్ సంస్థ ఏపీలో ఉన్న ఔషధ పరిశ్రమ జోన్లలో వ్యాక్సిన్లు, బయోలాజిక్స్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలన్నారు. మరో సంస్థ కేకేఆర్.. ఆరోగ్య సంరక్షణ రంగంలో పెట్టుబడులు పెట్టేలా సహకారం అందించాలన్నారు.

జూమ్ వీడియో కమ్యూనికేషన్స్ ప్రొడక్ట్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రెసిడెంట్ వెల్చామి శంకరలింగం, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణ బావాతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో వర్చువల్ క్లాస్‌రూంల ఏర్పాటుకు సహకరించాలని కోరారు.

నల్లమలలో స్టెర్లింగ్ రిసార్ట్స్ ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని ఫెయిర్ ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ లిమిటెడ్ సీఈవో ప్రేమ్ వాత్సాను కెనడాలో కలిసిన లోకేశ్ కోరారు.

ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకరించాలని బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా ప్రెసిడెంట్ గోల్డీ హైదర్‌ను లోకేశ్ కోరారు. టొరంటోలో హైదర్‌తో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలో గ్రీన్ ఎనర్జీ, లాజిస్టిక్స్,మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించాలని కెనడా పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు(సీపీపీఐబీ) గ్లోబల్ పబ్లిక్ ఎఫైర్స్ బృంద సభ్యుడు టిమ్ డౌనింగ్‌ను లోకేశ్ కోరారు.

**మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన: మంత్రి లోకేశ్**

విశాఖపట్నంలో మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేయబోతున్నామని మంత్రి లోకేశ్ ప్రకటించారు. బుధవారం శాన్‌ఫ్రాన్సిస్కో సిలికాన్ వ్యాలీలో జరిగిన బే-ఏరియా కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు. 'ఏఐ యుగంలో నైపుణ్యాలు, విశ్వాసం, రంగాల మార్పును సమన్వయం చేయడం' అనే అంశంపై మాట్లాడారు. "భారత ఏఐ విప్లవంలో ఏపీని అగ్రపథాన నిలుపుతాం. సీఎం చంద్రబాబు ఈ దిశ గా చేస్తున్న కృషి సత్ఫలితాలను ఇస్తోంది. ఈ దిశగా జరుగుతున్న కృషిలో గూగుల్ పెట్టుబడి ప్రారం భం మాత్రమే. ప్రతి కుటుంబంలో ఏఐ నిపుణుడు ఉండాలన్నది చంద్రబాబు లక్ష్యం. ఏపీలో కాన్వర్జేషనల్ ఏఐ ద్వారా స్కిల్ సెన్సెస్ చేపడుతున్నాం. ఏసీ టెక్నీషియన్ నుంచి ఏఐ ఇంజనీరు వరకు నైపు ణ్య అంచనా చేపడతాం. దేశంలోనే యువ రాష్ట్రాల్లో ఏపీ ఒకటి. ప్రస్తుతం ఏపీ 180 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది. భవిష్యత్తులో ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం." అని మంత్రి లోకేశ్ వివరించారు.

విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, ప్రభుత్వం చేపట్టే ఆరోగ్య, వ్యవసా యం, వాతావరణ పరిశోధనలకు హెచ్‌పీసీ క్లస్టర్లు ఏర్పాటుతో మద్ద తు ఇవ్వండి. ఏపీ ప్రభుత్వం యువత నైపుణ్యాభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన కృషి చేస్తోంది. ఇంటెల్‌కు భవిష్యత్తు నైపుణ్య వర్క్ ఫోర్సు అవసరాన్ని తీర్చిదిద్దేందుకు శిక్షణ కార్యక్రమాలను చేపట్టండి. రాష్ట్రంలోని ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ పాఠ్య ప్రణాళికలో ఇంటెల్ శిక్షణ కార్యక్రమాలు చేర్చే అంశాన్ని పరిశీలించండి. ఏపీలోని విశ్వవిద్యాలయాల్లో ఇంటెల్ స్కిల్ ల్యాబ్స్ స్థాపించండి.

**భారీ పెట్టుబడులకు పునాది పడుతోంది**

**మన్నవ మోహనకృష్ణ**

మంత్రి లోకేశ్ అమెరికా పర్యటనతో ఏపీలో భారీ పెట్టుబడులకు పునాది పడుతోందని ఏపీ టెక్నాల జీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మో హనకృష్ణ అన్నారు. లోకేశ్ పర్యటనలో ఆయన పాల్గొన్నారు. మోహనకృష్ణ మాట్లాడుతూ, ఏపీని ప్ర పంచస్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడానికి లోకేశ్ కృషి చేస్తున్నారని తెలిపారు. యువతకి 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందు కు ప్రపంచ స్థాయి పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నారన్నారు.

## ధాన్యం కొనుగోళ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ధాన్యం కొనుగోళ్లు 32 శాతం పెరిగాయని, రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లాల్లో ఇప్పటివరకు 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు అధికారులు ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,606 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ చురుగ్గా సాగుతోందని అధికారులు తెలిపారు. రైతుల సౌకర్యార్థం ఈ కేంద్రాల్లో 7.89 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతులకు రూ.4,085 కోట్లు చెల్లించినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు. వేగంగా చెల్లింపులు జరపడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఇజ్రాయిల్ ప్రధాని మోడీతో ఫోన్ ద్వారా సంభాషణ



ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఈ రోజు (బుధవారం) ప్రధాని నరేంద్ర మోడీకి ఫోన్ చేశారు. రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నాయకులు చర్చించినట్లు తెలుస్తోంది.నెతన్యాహూ పశ్చిమాసియా పరిస్థితులపై మోడీని అవగాహన చేశారు. గాజా శాంతి ప్రణాళికను త్వరగా అమలు చేయడమే కాక, ఈ ప్రాంతంలో శాశ్వత, న్యాయమైన శాంతిని నెలకొల్పే ప్రయత్నాలకు భారతదేశం మద్దతు ఇవ్వాలన్న విషయాన్ని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు, అని ప్రధాని కార్యాలయం (%ూమీ%) ఒక ప్రకటనలో తెలిపింది.భారత్-ఇజ్రాయిల్ వ్యూహాత్మక భాగస్వామ్యంలో పెరుగుతున్న వేగాన్ని ఇద్దరు నేతలు సానుకూలంగా పేర్కొన్నారు. పరస్పర సంబంధాలను మరింత మెరుగుపరచాలని ఇద్దరు నాయకులు ఆకాంక్షించారు. అంతేకాక, ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా పునరుద్ఘాటిస్తూ, అది సహించదగినది కాదని ఇద్దరూ స్పష్టంగా తెలియజేశారు.

# పల్లెల్లో పట్టణ స్థాయి సేవలు

సంస్కరణలకు అత్యంత ప్రాధాన్యం
ప్రధాని, సీఎం నేతృత్వంలో మార్పు.. ప్రజల సంతోషమే ముఖ్యం
ఉద్యోగులకు పదోన్నతులిచ్చాం.. ఆ మేరకు ఫలితాలూ రావాలి
వైసీపీ హయాంలో పదోన్నతులు, బదిలీలకూ బేరం పెట్టారు
ఆర్థికం గాడినపడితే అన్నీ చేస్తాం.. ఉద్యోగినులను వేధించొద్దు
పంచాయతీరాజ్ 'మాటామంతి'లో డిప్యూటీ సీఎం పవన్



**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, డిసెంబరు 10: పట్టణాలు, నగరాల్లో అందుతున్న స్థాయిలో అన్ని సేవలూ గ్రామీణ ప్రజలకు చేరువ కావాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. బుధవారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో పంచాయతీరాజ్ ఉద్యోగులతో నిర్వహించిన 'మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ శాఖలో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు. ముఖ్యంగా ఎప్పటి నుంచో పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగులకు అత్యంత పారదర్శకంగా పదోన్నతులు కల్పించామన్నారు. "పదోన్నతులతో మీరు ఎంత సంబరపడ్డారో.. మీరు అందించే సేవల ద్వారా ప్రజలు కూడా అంతే ఆనందపడాలి. ప్రజా సేవలో నిష్పక్షపాతంగా, నిబద్ధతతో పనిచేయాలి." అని ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. ఇంజనీరింగ్ విభాగంలోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆదేశించారు. "పల్లెలు బాగుంటే దేశం బాగుంటుం ది. అందుకే గ్రామాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పంచాయతీరాజ్‌శాఖను తీసుకున్నా. అనుభవం ఉన్న అధికారి పర్యవేక్షణ అవసరమని భావించి శశిభూషణ్‌కుమార్‌ని ముఖ్యకార్యదర్శిగా తీసుకున్నాం. ఉపముఖ్యమంత్రి హోదాలో సొంత తెలివితేటలు ఎక్కడా వాడలేదు. ఉన్నతాధికారులు చెప్పిన మేరకే సంస్కరణలు తీసుకువచ్చాం." అని పవన్ అన్నారు. ఇంకా ఏమన్నారంటే.. పోస్టులు అమ్ముకున్నారు..

శశిభూషణ్‌కుమార్, ఓఎస్‌డీ వెంకటకృష్ణ, కమిషనర్ కృష్ణతేజ లాంటి నిబద్ధతతో పనిచేసే అధికారులు శాఖలో ఉన్నారు. గత ప్రభుత్వపాలనలో చాలా అంశాల్లో పారదర్శకత లేదన్న విషయాన్ని నా దృష్టికి తెచ్చారు. కనీసం రోడ్లు కూడా వేయలేదు. మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించలేదు. ప్రతి పోస్టుకి, బదిలీకి ఒక రేట్ కార్డు ఉండేది. అలాంటి పరిస్థితులు పోవాలని కోరుకున్నా. సమీక్షల సమయంలో చిన్న చిన్న మార్పులు తీసుకురావడం ద్వారా మంచి ఫలితాలు సాధించాం. 10 వేల మంది పైచిలుకు ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాం. ఆర్థిక వ్యవస్థ గాడిన పడకుండా అన్నీ ఒకేసారి చేయలేం. ప్రధాని మోదీ సహకారం, సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం. గతంలో జిల్లా పరిషత్ సీఈవో స్థాయిలో పదోన్నతులు తక్కువగా ఉండేవి. ఇప్పుడు తొలిసారి 70 మందికి పదోన్నతులు ఇవ్వబోతున్నాం.

**క్లస్టర్ వ్యవస్థ రద్దు!**

పంచాయతీలకు అధికారాలను బదిలీ చేసే ప్రక్రియలో భాగంగా గతంలో ఉన్న 'క్లస్టర్' వ్యవస్థను రద్దు చేశాం. 13,350 గ్రామ పంచాయతీలను స్వతంత్ర పాలనా యూనిట్లుగా మార్చాం. జనాభా ప్రాతిపదికన 4 గ్రేడ్‌లుగా విభజించాం. తద్వారా ప్రజలకు మరింత సులభతర సేవలు అందనున్నాయి. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కలలను సాకారం చేసే దిశగా 10 వేల జనాభా దాటిన పంచాయతీలను.. 'రూర్బన్ పంచాయతీ'లుగా గుర్తించాం. డిప్యూ టీ ఎంపీడీవో స్థాయి గెజిటెడ్ అధికారిని నియమించి మున్సిపాలిటీలతో సమానంగా అభివృద్ధి చేస్తున్నాం. పూర్తి స్థాయి సిబ్బందితో ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేశాం.

**ఉద్యోగులకు అండగా..**

"మహిళా ఉద్యోగులను వేధిస్తే కఠిన చర్య లు తీసుకోవడంతో పాటు ఉద్యోగుల భద్రత, హక్కుల పరిరక్షణను వ్యక్తిగతంగా తీసుకుని ముం దుకువెళ్తాం. విధి నిర్వహణలో చిన్నస్థాయి ఉద్యోగికి ఇబ్బంది వచ్చినా అండగా నిలుస్తాం. మహిళా ఉద్యోగులపై వేధింపులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని ఆదేశించాం. రాజకీయపరమైన దాడులను ఉపేక్షించం. ఉద్యోగుల భద్రత, వారి హక్కుల పరిరక్షణ బాధ్యతలను భుజాలపై ఎత్తుకున్నాం. ఉమ్మడి కడప జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబుపై ఓ పార్టీ వారు దాడి చేసినప్పుడు స్వయం గా వెళ్లి అండగా నిలిచా." అని పవన్ కల్యాణ్ తెలిపారు.

**కడప ఎమ్మెల్యేలు అడ్డుపడుతున్నారు!**

పంచాయతీరాజ్ చట్టం-1994కు సవరణలు తెస్తామని, 4 మాసాల్లో ప్రతిపాదనలు రూపొందిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు అధికారులు తెలిపారు. విజయనగరానికి చెందిన పంచాయతీ కార్యదర్శి అనంత శంకర ప్రసాద్ మాట్లాడుతూ.. పంచాయతీల్లో శానిటేషన్ పర్యవేక్షణ ఉదయం 6 నుంచి చేపట్టడం కష్టంగా ఉందని, 9 గంటల నుంచి చేపట్టేలా వెసులుబాటు కల్పించాలన్నారు. పంచాయతీరాజ్‌శాఖలో ఉన్న టీచర్లు ఇప్పుడు పూర్తిగా విద్యాశాఖ పరిధిలోకి వెళ్లారని, అయితే వారి కారుణ్య నియామకాలు ఇంకా పంచాయతీరాజ్‌శాఖ ద్వారా ఇవ్వాలన్న ప్రతిపాదనలు వస్తున్నాయని ఎన్టీఆర్ మెప్మా పీడీ మురళీకృష్ణ ప్రసాద్ అధికారుల దృష్టికి తెచ్చారు. పంచాయతీలకు రిజిస్ట్రేషన్ శాఖ నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకునేలా కృషి చేయాలని మరో అధికారి సూచించారు. 'స్వమిత్వ'లో కొన్ని గ్రామాల్లో సర్వేలు చేయవద్దని కడప జిల్లాకు చెందిన కొందరు ఎమ్మెల్యేలు ఒత్తిడి తెస్తున్నారని డీపీవో రాజ్యలక్ష్మి చెప్పారు. 'స్వమిత్వ'ను కేంద్రం తీసుకొచ్చిందని, అలాంటి కార్యక్రమాన్ని వ్యతిరేకించే అధికారం ఎమ్మెల్యేలకు లేదని పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. ఆ ఎమ్మెల్యేలతో తాను మాట్లాడతానన్నారు. కాగా, కారుణ్య నియామకాలకు సంబంధించి ఇంకా 300 మందికి ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని, వాటిని కలెక్టర్ పూల్‌లో అందించేలా ప్రభుత్వాన్ని కోరతామని కృష్ణతేజ తెలిపారు. 'స్వర్ణ పంచాయతీ' అమలు ద్వారా రూ.300 కోట్లుగా ఉన్న రాబడిని రూ.1,007 కోట్లకు పెంచామని తెలిపారు.

# విశాఖకు ఐటీ జోష్

**రేపు కాగ్నిజెంట్ కార్యకలాపాలు ప్రారంభం**

**కాగ్నిజెంట్ శాశ్వత కార్యాలయం, టెక్ తమ్మిన, సత్వ, ఇమ్మాజినోటివ్, ఫ్లూయెంట్ గ్రిడ్ ఐటీ కంపెనీలకు భూమి పూజ**

**హాజరుకానున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్**




**నమస్తే హైదరాబాద్ :** విశాఖపట్నం, డిసెంబరు 10 విశాఖపట్నానికి ఐటీ జోష్ వస్తోంది. దిగ్గజ సంస్థల్లో టీసీఎస్ కంటే ముందే కాగ్నిజెంట్ తన కార్యకలాపాలను ప్రారంభిస్తోంది. భూమి కేటాయించి కొద్దినెలలే అయినా శాశ్వత భవనాల నిర్మాణానికి భూమి పూజ, తాత్కాలిక కార్యాలయం ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. శుక్రవారం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. దీనికి సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేశ్ హాజరవుతున్నారు. ముందుగా మంత్రి లోకేశ్ విశాఖపట్నం చేరుకుని శుక్రవారం ఉదయం 9.30 గంటలకు రుషికొండ ఐటీ పార్క్‌లోని హిల్–2పై మహతి ఫిన్‌టెక్ భవనంలో కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయం ప్రారంభిస్తారు. తరువాత హిల్–3కి చేరుకొని శ్రీటెక్ తమ్మిన సంస్థకు భూమిపూజ చేస్తారు. అక్కడే నాన్‌రెల్ టెక్నాలజీస్, ఏసీఎన్ ఇన్ఫోటెక్ భూమిపూజ శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు. అక్కడి నుంచి 2.9 కి.మీ. దూరానున్న హిల్–4కు చేరుకొని సత్వాస్ వాంటేజ్ వైజాగ్ క్యాంపస్‌కు శంకుస్థాపన చేస్తారు. అక్కడి నుంచి మరో 5.4 కి.మీ. దూరంలోని కాపులుప్పాడ వెళతారు. అక్కడ ఇమ్మాజినోటివ్, ఫ్లూయెంట్ గ్రిడ్ ఐటీ కంపెనీలకు కూడా శంకుస్థాపనలు చేస్తారు. మదర్‌సన్ టెక్నాలజీస్, క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ సంస్థల శిలాఫలకాలు ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమం అనంతరం అర కిలోమీటరు దూరానున్న కాగ్నిజెంట్ స్థలానికి ఉదయం 11 గంటలకు చేరుకుంటారు. అదే సమయానికి అక్కడకు సీఎం చంద్రబాబు వస్తారు. ఇరువురూ కలిసి కాగ్నిజెంట్ శాశ్వత కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అదే ప్రాంగణంలో 8 ఐటీ సంస్థలకు చెందిన ప్రతినిధులతో ఇరువురూ సమావేశమవుతారు.

ఇవీ సంస్థలు, వాటి కార్యకలాపాలు

కాగ్నిజెంట్‌కు కాపులుప్పాడలో 22.19 ఎకరాలు కేటాయించారు. అందులో రూ.1,600 కోట్ల పెట్టుబడితో ఏఐ టెక్నాలజీ సెంటర్‌ను సంస్థ అభివృద్ధి చేస్తుంది. మొత్తం 8 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది. ఈ ప్రాంగణం 2029 నాటికి అందుబాటులోకి వస్తుంది.

రుషికొండ హిల్–2పై శ్రీటెక్ తమ్మిన ఏఐ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేస్తుంది. ఈ సంస్థ 2 వేల మందికి ఉపాధి కల్పిస్తుంది.

ఐటీ పార్క్ హిల్–4పై సత్వ డెవలపర్స్ ఐటీ స్పేస్, డేటా సెంటర్.. వాంటేజ్ వైజాగ్ క్యాంపస్ ఏర్పాటు చేస్తుంది. సంస్థకు ఎకరా రూ.1.5 కోట్లు చొప్పున 30 ఎకరాలు ఇచ్చారు. రూ.1,500 కోట్ల పెట్టుబడితో 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనుంది. ఇది బెంగళూరుకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ.

కాపులుప్పాడలో ఇమ్మాజినోటివ్, ఫ్లూయెంట్‌గ్రిడ్, మదర్‌సన్ టెక్నాలజీస్, క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ సంస్థలు ఏర్పాటవుతాయి. విశాఖకు చెందిన ఫ్లూయెంట్‌గ్రిడ్‌కు కాపులుప్పాడలో 3.3 ఎకరాలు కేటాయించారు.

మదర్‌సన్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్‌కు కాపులుప్పాడ ఐటీ పార్కులో 3.55 ఎకరాలు కేటాయించారు. అందులో ఐటీ ఆర్‌అండ్‌డి సెంటర్, జీసీసీ ఏర్పాటు చేస్తారు. 700 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి.

ఇమ్మాజినోటివ్ సంస్థకు 4.05 ఎకరాలు కేటాయించారు. అందులో రూ.140 కోట్లతో ఆ సంస్థ జీసీసీ ఏర్పాటు చేస్తుంది.

# చదువును అమ్మాయితో పోల్చిన ప్రొఫెసర్ కాశీం..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం (డిసెంబర్ 10) ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఓయూకు రూ.1000 కోట్ల నిధులను విడుదల చేశారు. ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాండా యూనివర్సిటీ అభివృద్ధి కోసం రూ.45 లక్షల చెక్కు అందజేశారు. ఆ తర్వాత ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో సభ నిర్వహించారు. ఈ సభలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు, విద్యార్థి నాయకులతో పాటు ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన కాశీం.. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. ఈ క్రమంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.'విద్యను రేవంత్ ప్రేమించారు..'తన ప్రసంగంలో సీఎం రేవంత్ గురించి ప్రస్తావించిన ప్రొఫెసర్ కాశీం.. 1965లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ తర్వాత ఆర్ట్స్ కాలేజీ మెట్లు క్కిన మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి 25 ఏళ్ల క్రితం గీతమ్మను ప్రేమించి పెళ్లి చేసుకున్నారని అన్నారు. కానీ ఇటీవల మరో అమ్మాయిని ప్రేమిస్తున్నాడని చెప్పారు. విద్య అనే పేరు కలిగిన అమ్మాయిని రేవంత్ రెడ్డి ప్రేమిస్తున్నారని అన్నారు. అందుకే ఆయన ప్రతి ప్రసంగంలో విద్య గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. విద్యపై ప్రేమను రేవంత్ రెడ్డి.. తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు కొనసాగించాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రొఫెసర్ కాశీం చేసిన వ్యాఖ్యలపై కొందరు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. చదువును సరస్వతి తల్లిగా కొలుస్తారని.. అలాంటిది విద్యను ఒక అమ్మాయి అనడం.. ఆమెతో సీఎం రేవంత్ రెడ్డి ప్రేమలో పడ్డాడు అనడం ప్రొఫెసర్ కాశీం భావ దారిద్ర్యాని నిదర్శనమని ఘాటుగా విమర్శిస్తున్నారు. ఎవరినైతే తెలంగాణ ప్రజలు బుద్ధిజీవులు అనుకున్నారో.. వారే వారి స్వప్రయోజనాల కోసం ఒక తెలంగాణ వ్యతిరేకిని ఇలా పొగుడుతున్నారన్నారని మండిపడ్డారు.మరోవైపు, చింతకింది కాశీం కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్)తో సంబంధాలు కలిగి ఉన్నారని.. పట్టణ ప్రాంతాల్లో మావోయిస్టు భావజాలాన్ని ప్రచారం చేశారనే ఆరోపణలపై తెలంగాణ పోలీసులు 2020 జనవరి 18న అరెస్టు చేశారు. ప్రస్తుతం కండిషనల్ బెయిల్‌పై ఉన్నారు. కాగా, కాశీం విప్లవకవిగా, సాహిత్య విమర్శకుడిగా పేరు పొందారు. విప్లవ రచయితల సంఘంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. తెలంగాణ ఉద్యమంలోనూ చింతకింది కాశీం పాల్గొన్నారు. గ్రామాల్లో తిరిగి తన ఉపన్యాసాలతో ఉద్యమంలో పని చేశారు.

# అమరావతి నిర్మాణానికి మెటీరియల్ సరఫరా..

## నల్గురు జిల్లాల అధికారులకు కీలక బాధ్యతలు

**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతి రాజధాని ప్రాజెక్ట్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో కొత్త చర్యలు చేపట్టింది. ఇటీవల మెటీరియల్ సరఫరాలో ఎదుర్కొన్న అవరోధాలు నిర్మాణ పనులను ఆలస్యం చేస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రావెల్, రోడ్ మెటల్, మట్టి, ఇసుక వంటి కీలక మెటీరియల్స్ సరఫరాలో జరుగుతున్న సమస్యలు ప్రాజెక్ట్ టైమ్‌లైన్‌ను ప్రభావితం చేస్తున్నాయి. ఈ సవాళ్లను అధిగమించడానికి ప్రభుత్వం వ్యవస్థీకృత విధానాన్ని రూపొందించింది, ఇది నిర్మాణ కార్యక్రమాలకు నీరు తాగినట్టు మార్పు తీసుకురావచ్చు.

ఈ మేరకు, నల్గురు జిల్లాల అధికారులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు, ఇది మెటీరియల్ సరఫరా చైన్‌ను మరింత సమర్థవంతం చేయడానికి ఉద్దేశించిన చర్య. ఈ జిల్లాలు అమరావతి ప్రాజెక్ట్‌కు అవసరమైన మెటీరియల్స్ సోర్సింగ్‌కు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రభుత్వం ఈ అధికారులను కోఆర్డినేటర్లుగా నియమించడం ద్వారా, స్థానిక స్థాయిలోని సమస్యలను త్వరగా పరిష్కరించే అవకాశం ఏర్పడుతుంది. ఈ నిర్ణయం అమరావతి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని, రాష్ట్ర ఆర్థిక పునరుద్ధరణకు కూడా దోహదపడుతుంది.

కలెక్టర్ అధ్యక్షతలో ఏర్పడిన ఈ కమిటీ, మెటీరియల్ డిమాండ్ మరియు సరఫరా వివరాలను రోజువారీగా మానిటర్ చేస్తుంది. ప్రతి రోజు అప్‌డేట్‌లను సేకరించి, అవసరమైతే తక్షణ చర్యలు తీసుకుంటుంది, ఇది సరఫరా గ్యాప్‌లను పూర్తి చేస్తుంది. కమిటీ సభ్యులు స్థానిక అడ్డంకులను గుర్తించి, వాటిని తొలగించడంలో ప్రధాన పాత్ర పోషిస్తారు. ఇలా, నిర్మాణ పనులు ఆగకుండా చూసేందుకు ఈ వ్యవస్థ రూపొందించబడింది.



ఈ చర్యల వల్ల అమరావతి ప్రాజెక్ట్ వేగవంతమవుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది, ఇది రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను పెంచుతుంది. మెటీరియల్ సరఫరా సాఫీగా జరిగితే, నిర్మాణ కార్మికులు మరింత సమర్థవంతంగా పని చేయగలరు. ఈ కమిటీల పని ఫలితంగా, ప్రాజెక్ట్ బడ్జెట్‌ను ఆదా చేసే అవకాశం కూడా ఉంది. మొత్తంగా, ఈ ప్రయత్నం అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా మలిచే దిశగా మరో అడుగు ముందుకు వేస్తుంది.

# కేంద్ర నిధుల్ని ఖర్చు చేయలేరా? మురిగిపోయే పరిస్థితి రానీయొద్దు

**డెడ్‌లైన్ పూర్తవ్వగానే శాఖలకు ఫోన్ చేస్తాం..**

**అప్పటికీ వాడకపోతే మీ జీతాల నుంచి కట్‌చేస్తా**

**కార్యదర్శులను హెచ్చరించిన చంద్రబాబు**




**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, డిసెంబరు 10 'స్పర్స్', ఎస్ఎన్ఏ (సింగిల్ నోడల్ ఏజెన్సీ) ఖాతాల్లోని రూ.1,220 కోట్ల నిధులను ఈ నెల చివరి నాటికి ఖర్చు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కేంద్ర ప్రాయోజిత పథకాలపై (సీఎస్ఎస్) బుధవారం నిర్వహించిన సమీక్షలో భాగంగా ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు. వివిధ శాఖలు స్పర్స్‌లో ఉన్న రూ.955 కోట్లను, ఎస్ఎన్ఏలో ఉన్న రూ.265 కోట్లను వెంటనే ఖర్చు చేయాల్సి ఉందని, లేదంటే కేంద్రం ఈ నిధులు వెనక్కి ఇవ్వమని అడుగుతుందంటూ ఏపీ రెసిడెన్సియల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్....సీఎం చంద్రబాబుకు నివేదించారు. దీనిపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. "శాఖల్లో నిధులు ఖర్చు చేయకపోవడం ఏమిటి? ఇది సరికాదు.ఈ నెలాఖరులోగా మొత్తం రూ.1,220 కోట్ల నిధులు ఖర్చు చేసేయాల్సిందే" అంటూ వారికి స్పష్టం చేశారు. దీనిపై తక్షణం సమీక్ష జరపాల్సిందిగా అదే సమావేశంలో సీఎస్ విజయానంద్‌ను ఆదేశించారు. "ఖర్చు చేయని శాఖకు ఆ రోజు ( డిసెంబరు చివరిరోజు) ఫోన్ చేస్తాం. మీరు (కార్యదర్శులను ఉద్దేశించి) ఖర్చు చేయకపోతే మీ జీతం నుంచి చెల్లించాల్సి వస్తుంది. పథకాల వారీగా సంబంధిత మంత్రి, కార్యదర్శి, హెచ్‌వోడీలకు ఈ నిధుల విషయమై ఆర్థిక శాఖ సమాచారం అందించాలి." అని సీఎం నిర్దేశించారు.

రియల్ టైమ్‌లో జనగణన

ఎప్పుడో పదేళ్లకోసారి జనాభా లెక్కలు అనేది పాత పద్ధతి అని, టెక్నాలజీ పెరిగిన నేపథ్యంలో ఎప్పటికప్పుడు జనాభా లెక్కలు అప్‌డేట్ కావాలని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. జనగణన రియల్‌టైమ్‌లో ఉండాలని స్పష్టంచేశారు. వచ్చే మార్చి నాటికి రాష్ట్రంలో జనగణన పూర్తిచేసి రికార్డులు అప్‌డేట్ చేయాలని, ఆ తర్వాత జాతీయ స్థాయిలో జరిగే జనగణన లెక్కలతో సరిపోల్చుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. చంద్రబాబు ఇంకా ఏమన్నారంటే...

అందుకే గూగుల్ వచ్చింది..

"మనం టెక్నాలజీ వినియోగంలో అప్‌డేట్‌గా ఉన్నాం. గ్రీన్ ఎనర్జీతో ఇంధన వినియోగంలో వ్యయం తగ్గించాం. ఈ కారణాలతోనే విశాఖకు 15 బిలియన్ డాలర్ల విలువైన గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. ఏపీ ఒక్కటే త్రైమాసికం జీఎస్‌డీపీ అంచనా వేస్తోంది. ఇకపై నెలవారీగా జీఎస్‌డీపీ లెక్కలు తీయాలి. అంతిమంగా ప్రజలకు సుపరిపాలన అందివ్వాలి."

ప్రజలు ఎందుకు రావాలి?

"ఇకపై ఫైళ్లు అన్నీ అనుసంధానం చేస్తాం. ప్రజలు ఆఫీసుల చుట్టూ ఎందుకు తిరగాలి? ఉదాహరణకు ఒక రిజిస్ట్రేషన్ జరిగిన తర్వాత మళ్లీ ఆ డాక్యుమెంట్ల కోసం ప్రజలు ఆఫీసుకు రాకూడదు. పోస్ట్ ద్వారా మనమే వాటిని ఇంటికి పంపాలి. గ్రామ, వార్డు సచివాలయాల పేరు కూడా మారుస్తాం. మంచి పేరు పెడతాం. ఆ వ్యవస్థను ఇప్పటికే గాడిన పెట్టాం."

రుణ భారం పెరిగింది

"రుణం భారంగా మారింది. మొత్తం రుణాలు రీషెడ్యూలు చేస్తున్నాం. వైసీపీ వల్ల ఏపీ బ్రాండ్ దెబ్బతింది. అభివృద్ధి ఆగింది. ఆదాయం తగ్గింది. దీంతో అప్పులు ఇచ్చేవారు వడ్డీ రేట్లు పెంచారు. క్రెడిట్ ర్యాంకింగ్ బాగుంటే తక్కువ వడ్డీ రేట్లకు రుణాలు వస్తాయి. సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చాం. కానీ ఆర్థిక శాఖ ఎప్పుడూ డబ్బుల్లేవంటుంది. దాన్ని అధిగమించి ముందుకెళ్లాలి."

విశ్వసనీయతకు మా నాన్న ఒక ఉదాహరణ

"గత ప్రభుత్వం వల్ల ఏపీ బ్రాండ్ దెబ్బతింది. ఒక వ్యక్తి ప్రవర్తన వల్ల పరపతి పెరుగుతుంది. నా చిన్నప్పుడు మా ఊర్లో వారంతా వారి డబ్బు తీసుకొచ్చి మా నాన్న వద్ద దాచి పెట్టుకునేవారు. వారికి అవసరమైనప్పుడు తిరిగి తీసుకెళ్లేవారు. విశ్వసనీయతకు ఇదొక ఉదాహరణ. విశాఖపట్నం భాగస్వామ్య సదస్సు ద్వారా రాష్ట్రానికి రూ.13.26లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 45 రోజుల్లో ఆ పనులు ప్రారంభిస్తాం."

అందరి పనితీరు నా వద్ద ఉంది

"అధికారులు నన్ను పొరపాటుగా అనుకోవద్దు. నాతో సహా అందరి పనితీరు సమాచారం నా దగ్గర ఉంది. సరైనవారు సరైన స్థానాల్లో ఉండాలి. ఉంటే సరిపోదు. సరైన ఫలితాలూ సాధించాలి. నేను తొలిసారి సీఎం అయ్యేనాటికి అనేక సమస్యలుండేవి. ముఖ్యంగా అనంతపురంలో నీరు ఉండేది కాదు. ఆంధ్రా ప్రాంతం నుంచి గడ్డి, తాగునీరు పశువులకు పంపేవాళ్లం. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది."

నెగిటివ్‌కు అలవాటు పడ్డారు"కొందరు అధికారులు ప్రతికూల ఆలోచనలు చేయడానికి అలవాటు పడ్డారు. దేవదాయశాఖ, రెవెన్యూ శాఖలు ఇప్పటికీ పుంజుకోలేదు. టీటీడీ పనితీరు మెరుగుపడుతున్నా దేవదాయశాఖ పనితీరు సరిగా లేదు. జనవరి 15వ తేదీ డెడ్‌లైన్. అన్ని శాఖలు వారి సేవలు ఆన్‌లైన్ చేయాలి."

అనర్హులకు రాకూడదు... అర్హులకు ఆగకూడదు

"సంక్షేమం అర్హులకే అందాలి. గతంలో కొన్ని చోట్ల దివ్యాంగులు కాకపోయినా వారికి పీహెచ్ కోటా పెన్షన్లు ఇచ్చారు. అనర్హులకు సంక్షేమ పథకాలు వెళ్లకూడదు. అలాగే అర్హులకు ఆగకూడదు."

మన్యం కలెక్టర్ ఆలోచన బాగుంది

"కొన్నిసార్లు చిన్న పనులు మంచి ఫలితాలనిస్తాయి. పార్వతీపురం మన్యం కలెక్టర్ 'ముస్తాబు' అనే కార్యక్రమం గిరిజన పాఠశాలల్లో అమలుచేస్తున్నారు. ప్రతి పాఠశాలకు అద్దం, దువ్వెన ఇచ్చారు. ప్రతి తరగతికి ఇద్దరు లీడర్లు ఉంటారు. వారు విద్యార్థులను తల దువ్వుకున్నారా? ముఖం కడుక్కున్నారా? యూనిఫాం, షూ శుభ్రంగా ఉన్నాయా? అని పరిశీలించి బాగుంటేనే తరగతి గదిలోకి అనుమతిస్తున్నారు. లేకపోతే వారే అవన్నీ సరిచేస్తున్నారు. ఇందులో రూపాయి ఖర్చు లేదు. కలెక్టర్ పెట్టిన కార్యక్రమం బాగుంది."

ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్న టాప్–10 శాఖలు ఇవే...

రెవెన్యూ, పోలీసు, పురపాలక శాఖ, పంచాయతీరాజ్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, పౌరసరఫరాలు, గృహనిర్మాణ కార్పొరేషన్, పాఠశాల విద్య, సెర్ప్

సుస్థిరాభివృద్ధి సాధన లక్ష్యాలలో...

ఏం కేటగిరి (90శాతం పైన): విద్యుత్, మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, పౌర సరఫరాలు, మహిళా శిశు సంక్షేమాభివృద్ధి

ఏ కేటగిరీ (75 శాతం పైన): వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, సెకండరీ ఎడ్యుకేషన్, ప్రణాళిక శాఖ, ఆర్థిక శాఖ, పర్యావరణ అటవీ శాఖ, పట్టణాభివృద్ధి శాఖ.

బి కేటగిరీ (60 శాతం పైన): ఉన్నత విద్య 74, పంచాయతీరాజ్, హోంశాఖ

సి కేటగిరీ: పరిశ్రమలు, సచివాలయాల శాఖ

ప్రజలకు నచ్చినవి

ప్రజలకు నచ్చిన వాటిలో సుపరిపాలన టాప్‌లో ఉంది. మంచి రోడ్లు, మెరుగైన అభివృద్ధి, ధరల నియంత్రణ, మెరుగైన ఆర్థిక వృద్ధి, అవినీతి నియంత్రణ, తాగునీటి సరఫరా, వైద్యం, పెట్టుబడులు, రాజధాని, ఆలయాల్లో పనితీరు, విద్య, పోలవరం, ఉపాధి కల్పన... ప్రజలకు నచ్చాయి.

నచ్చనివి...

బియ్యం ధరల పెరుగుదల, రైతుల అసంతృప్తి, అభివృద్ధి లేమి, రోడ్లు, నిరుద్యోగం, తాగునీటి సమస్యలు, పరిపాలనలో లోపాలు, అవినీతి పెరగడం, బలహీనమైన ఆర్థిక వృద్ధి ప్రజలకు నచ్చలేదు.

# ఇంజిన్ ఫెయిలై రోడ్డుపై దిగిన విమానం.. ఏకంగా కారును ఢీకొట్టి

అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో నమ్మశక్యం కాని ఘటన చోటుచేసుకుంది. ఇంటర్‌స్టేట్–95 జాతీయ రహదారిపై అత్యవసరంగా క్రాష్ ల్యాండింగ్ అయిన ఓ చిన్న విమానం.. అదే వేగంతో వెళ్తున్న కారును వెనుక నుంచి ఢీకొట్టింది. సోమవారం సాయంత్రం బ్రెవర్డ్ కౌంటీ సమీపంలో జరిగిన ఈ ప్రమాదం దృశ్యాలు కెమెరాల్లో రికార్డు కాగా.. అవి కాస్తా ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇది చూసిన ప్రతీ ఒక్కరూ షాక్ అవుతున్నారు.

కారుపై ల్యాండ్ అయిన విమానం..ఈ ఘటన కోకోవా సమీపంలోని మైల్ మార్కర్ 201 వద్ద.. ఐ–95 హైవే దక్షిణ దిశగా వెళ్లే మార్గంలో జరిగింది. వైరల్ అవుతున్న వీడియోలో.. చిన్న విమానం నెమ్మదిగా హైవే వైపు దిగి నేలపై వాలుతున్నప్పుడు, అది వేగాన్ని అదుపు చేసుకోలేకపోయింది. ఈక్రమంలోనే 2023 మోడల్ టయోటా కామ్రీ కారుపైకి దిగి, దాన్ని ఢీకొట్టింది. అనంతరం విమానం కొంత దూరం వెళ్లి కింద పడిపోయింది. సాధారణంగా ఇంజిన్ ఫెయిల్యూర్ లేదా ఇతర సాంకేతిక సమస్యల కారణంగా పైలట్‌లు రద్దీగా లేని రహదారులపై అత్యవసరంగా దిగాల్సి వస్తుంది. అయితే ఈ ఘటనలో రద్దీగా ఉన్న జాతీయ రహదారిపై కారును ఢీకొట్టడం తీవ్ర




సంచలనం సృష్టించింది. అత్యవసర ల్యాండింగ్ అయినప్పటికీ.. విమానం కారును ఢీకొట్టడం వల్ల ప్రమాద తీవ్రత పెరిగిందని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదాన్ని చూస్తుంటే విమానం ఇంజిన్ ఫెయిల్ అయినట్లుగానే అనిపిస్తుందన్నారు.

# సినిమా



## డ్రెస్సింగ్ వేసుకోండి.

ఒకప్పుడు తెలుగులో వరుస సినిమాలతో అలరించింది హీరోయిన్ ఇంద్రజ. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే పెళ్లి చేసుకున్న ఆమె.. చాలా కాలం సినిమాలకు దూరంగా ఉండిపోయింది. ఇప్పుడు బుల్లితెరపై పలు షోలలో పాల్గొంటూ మరోసారి సినీప్రేక్షకులను అలరిస్తుంది. జబర్దస్త్, శ్రీదేవి డ్రామా కంపెనీ వంటి షోలలో జడ్జీగా వ్యవహరిస్తుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్, పర్సనల్ లైఫ్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. అలాగే అమ్మాయిలు వేసుకునే డ్రెస్సింగ్ పై ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఇంట్లో ఉన్నట్లే బయట కూడా ఉంటాం అంటే నడవదని.. ఇబ్బందికరంగా డ్రెస్సింగ్ వేసుకున్నప్పుడు ప్రశ్నించే హక్కు ఉంటుందని అన్నారు. అన్నింటిని భరిస్తే అలాంటి డ్రెస్సింగ్ వేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం ఇంద్రజ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.

ఇంద్రజ మాట్లాడుతూ.. "నా బాడీ నా ఇష్టం. నాకు నచ్చిన డ్రెస్ నేను వేసుకున్నాను.. నువ్వు ఎందుకు అడుగుతున్నావు అని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. కానీ నీ ఇష్టం అని పబ్లిక్ గా బట్టలు వేసుకుని రావడం.. జనాల మధ్యలో.. మీడియాలో నీ ఫోటోస్, వీడియోస్ పెట్టడం నీకు ఎంత హక్కు ఉందని నువ్వు అంటున్నావో.. న డ్రెస్సింగ్ అభ్యంతకరంగా.. చీప్ గా ఉన్నప్పుడు దాని గురించి అడిగే హక్కు కూడా ఎదుటివారికి ఉంటుంది. పబ్లిక్ లో ఇలా ఉండాలని ఒకటి ఉంటుంది. ఇంట్లో ఉన్నట్లు.. ఇంట్లో మాట్లాడినట్లు బయట ఉంటాను అంటే కుదరదు. పబ్లిక్ లో ఎలా ఉండాలి అనేది ఒక కోడ్ ఉంటుంది. అది నీ ఇష్టం నేను వేసుకుంటాను అంటే.. ఓకే కానీ.. వేసుకున్నాక కామెంట్స్ చేయొద్దు అనే రైట్స్ మాత్రం నీకు లేవు" అని అన్నారు.

"అసభ్యకరమైన బట్టలు మీ పబ్లిక్ లో కాదు.. మీ పర్సనల్ ప్లేస్ లో వేసుకోండి.. పబ్లిక్ లో వేస్తే అలాగే కామెంట్స్ చేస్తారు. అన్నింటినీ భరిస్తేనే బయట అలాండి డ్రెస్సింగ్ వేసుకోండి. లేదంటే వేసుకోవద్దు. కొందరి డ్రెస్సింగ్ చూస్తే ఇవేమి డ్రెస్సులు అనిపిస్తుంది. అలాంటి కాస్ట్యూమ్స్ తో ఎలా కంఫర్ట్ గా ఉంటారు అనిపిస్తుంది. అందంగా ఉండాలి.. ట్రెండింగ్ గా ఉండాలి. కానీ ఛీ అనేలా ఉండకూడదు. సెలబ్రిటీలు ఈ విషయంలో స్ట్రిక్ట్ గా ఉండాలి. మిమ్మల్ని చూసి ఫాలో అయ్యేవాళ్ళు ఉన్నారు కాబట్టి. మనల్ని ట్రీట్ చేసే విధానం బట్టల్లో కూడా ఉంటుంది "అని అన్నారు.





## మొలకెత్తిన బంగాళాదుంపలు తింటే ఏమవుతుంది..

వంటగదిలో అత్యంత సాధారణంగా కనిపించే కూరగాయలలో బంగాళాదుంప ఒకటి. అయితే కొన్నిసార్లు బంగాళాదుంపలు మొలకెత్తుతాయి. దుకాణాల నుంచే మొలకలతో కూడిన దుంపలను ఇంటికి తీసుకురావడం కూడా జరుగుతుంది. ఇలాంటి మొలకెత్తిన బంగాళాదుంపలు తినడం సురక్షితమేనా? అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. నిపుణుల ప్రకారం.. మొలకెత్తిన బంగాళాదుంపలు తినడం ఆరోగ్యానికి మంచిది కాదు. దీనివల్ల తీవ్రమైన ప్రాణాపాయ సమస్యలు రాకపోయినా, కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.గ్లైకోఆల్కలాయిడ్స్ అనే విషాలు బంగాళాదుంపలు మొలకెత్తినప్పుడు వాటిలో గ్లైకోఆల్కలాయిడ్స్ అనే స్వల్పంగా విషపూరితమైన రసాయనాలు ఉత్పత్తి అవుతాయి. ఈ విషాలను తీసుకోవడం వల్ల అసిడిటీ వంటి జీర్ణ సమస్యలు పెరుగుతాయి. ఇప్పటికే అసిడిటీతో బాధపడుతున్న వారికి ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది. ఈ విష పదార్థాలు ఆమ్లత్వాన్ని మాత్రమే కాకుండా కడుపు నొప్పి, వికారం, ఇతర జీర్ణ సంబంధిత సమస్యలను కూడా కలిగిస్తాయి.

మొలకలు చిన్నగా ఉంటే ఏం చేయాలి?

వైద్యుల సలహా ప్రకారం.. మొలకలు చాలా చిన్నగా ఉంటే వాటిని పూర్తిగా తొలగించి, బంగాళాదుంపలను తినవచ్చు. దీనివల్ల సాధారణంగా ఎటువంటి సమస్యలు ఉ ండవు. అయితే.. మొలకలు చాలా పెద్దగా ఉంటే వాటిని తినకపోవడమే మంచిది. పెద్ద మొలకల ద్వారా ఎక్కువ గ్లైకోఆల్కలాయిడ్స్ శరీరంలోకి చేరే అవకాశం ఉ ంటుంది.గర్భిణీ స్త్రీలకు తీవ్ర ప్రమాదం!

ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు పెద్ద మొలకలు ఉన్న బంగాళాదుంపలను తినడం అత్యంత ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి దుంపలు తినడం వల్ల గర్భంలోని శిశువులో పుట్టుకతో వచ్చే లోపాలు సంభవించే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అందుకే గర్భిణీ స్త్రీలు మొలకెత్తిన బంగాళాదుంపలను పూర్తిగా నివారించడం శ్రేయస్కరం.

తినవలసి వస్తే.. చేయవలసిన పని

సాధ్యమైనంత వరకు పచ్చి బంగాళాదుంపలు మొలకెత్తిన వెంటనే వాటిని తినకుండా ఉండటమే మంచిది. ఒకవేళ వాటిని తప్పనిసరిగా తినవలసి వస్తే..మొలకలను పూర్తిగా కత్తిరించి పారేయాలి. దుంపల తొక్కను పూర్తిగా తొలగించాలి. ఈ విధంగా చేయడం ద్వారా బంగాళాదుంపలో ఉండే విషపూరిత గ్లైకోఆల్కలాయిడ్స్ మొత్తాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.



## గాయపడిన సింహం మరింత భయంకరం..

గాయపడిన సింహం నుంచి వచ్చే గర్జన కాంతా భయంకరంగా ఉంటుందని, భారత క్రికెట్ మాస్టర్ బ్లాస్టర్ హార్దిక్ పాండ్య తన రీఎంట్రీతో నిరూపించాడు. సౌత్ ఆఫ్రికాతో జరిగిన తొలి %%20 మ్యాచ్‌లో, గాయం నుంచి కోలుకుని తిరిగి ఛాంపియన్ మోడ్‌లోకి వచ్చిన పాండ్య, జట్టును విజయ మార్గంలో నడిపాడు. ఇతని కామ్%ం%కలెక్టెడ్ ఆటతో ఫ్యాన్స్ మధ్య ఉత్సాహం రేకెత్తింది. ఈ మ్యాచ్‌లో అతడు బ్యాట్‌తోనే కాకుండా బంతిని కూడా మార్గదర్శకుడిగా మలిచాడు, భారత్‌కు అద్భుతమైన స్టార్ట్ ఇచ్చాడు.

బ్యాటింగ్ ఇన్నింగ్స్‌లో పాండ్య కనిపించిన విధానం ఒక్కటే వర్డ్‌లో చెప్పాలంటే 'డామినేషన్'. 28 బంతుల్లో 59 నాటౌట్ రన్స్ సాధించిన అతడు, బౌండరీలు మరియు సిక్సర్లతో బౌలర్లను భయపెట్టాడు. ఇతర భారత బ్యాటర్లు వికెట్ కాపాడుకోవడానికి కష్టపడుతుంటే, పాండ్య మాత్రం రిస్క్ తీసుకుని ఆక్రమణాత్మకంగా ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతడు మ్యాచ్‌ను ఒక్కడే షూటింగ్ డైరెక్షన్‌లో మల్లించాడు. ఫ్యాన్స్ అతని షాట్ సెలక్షన్‌ను చూసి ముగ్ధులయ్యారు.

బౌలింగ్ డిపార్ట్‌మెంట్‌లో కూడా పాండ్య మ్యాజిక్ చేశాడు, తొలి బంతికే కీలక వికెట్ సాధించి జట్టుకు బూస్ట్ ఇచ్చాడు. అతని మీడియం పేసర్ లెంగ్త్‌లు మరియు వేరియేషన్‌లు సౌత్ ఆఫ్రికా ఓపెనర్‌ను ఇబ్బంది పెట్టాయి. ఈ వికెట్ తర్వాత భారత బౌలర్లు మరింత కాన్ఫిడెన్స్‌తో ఆడారు. పాండ్య ఓవరాల్ పెర్ఫార్మెన్స్ మ్యాచ్‌ను డామినేట్ చేసింది. ఇది అతని ఆల్‌రౌండర్ స్కిల్స్‌ను మరోసారి ప్రదర్శించింది.

మ్యాచ్ ముగింపులో, ఇరు జట్లలో వేరే ఎవరూ 30ం స్కోర్ చేయలేదని తెలుస్తుంది, పాండ్య ఒక్కడే హైలైట్ అయ్యాడు. ఈ ప్రదర్శన సిరీస్‌లో భారత్‌కు గట్టి పునాది వేసింది. గాయం నుంచి తిరిగి వచ్చిన అతడు, కెప్టెన్సీప్‌లో కూడా రెడీ అవుతున్నట్లుగా కనిపిస్తున్నాడు. భవిష్యత్ మ్యాచ్‌ల్లో అతని రూల్ ఇంకా మెరుగ్గా ఉంటుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

## ఇంట్లో దొరికేదేగా అని తీసిపడేసేరు.

డయాబెటిస్ అనేది దీర్ఘకాలిక వ్యాధి.. మధుమేహం చాలా కాలం పాటు రక్తంలో అధిక చక్కెర స్థాయిల వల్ల కలిగే వ్యాధి. క్లోమం ద్వారా ఇన్సులిన్ హార్మోన్ విడుదల ఆగిపోతుంది లేదా తక్కువగా విడుదల అవుతుంది. కార్బోహైడ్రేట్ ఆహారాల వినియోగం నుండి పొందిన గ్లూకోజ్ శక్తిగా మార్చబడదు. ఇది రక్తంలోనే ఉంటుంది. దీని కారణంగా, ఒక వ్యక్తి తన రోజువారీ పనికి చాలా ముఖ్యమైన శక్తిని పొందలేకపోతుంటాడు.. డయాబెటిస్ కు జీవితకాల నిర్వహణ అవసరం.. ప్యాంక్రియాస్ తగినంత ఇన్సులిన్ ఉ త్పత్తి చేయనప్పుడు లేదా శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకోనప్పుడు ఇది వస్తుంది.డయాబెటిక్ రోగులకు రక్తంలో చక్కెరను నియంత్రించడం అంత సులభం కాదు. దీని కోసం, డయాబెటిక్ రోగులు వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మీరు డయాబెటిక్ అయితే.. రక్తంలో చక్కెరను నియంత్రించాలనుకుంటే, మీరు ఏలకులు తినవచ్చు. అనేక అధ్యయనాల ఫలితాలు యాలకులకు రక్తంలో చక్కెరను నియంత్రించే సామర్థ్యం ఉందని చూపించాయి.

వాస్తవానికి వంటకాల రుచిని పెంచడానికి మసాలా దినుసు యాలకులను ఉ పయోగిస్తారు. ఇందులో ఆరోగ్యానికి మేలు చేసే అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. దీని వినియోగం మలబద్ధకం, రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధుల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. %అఎిఎఱ.అశ్రీఎ.అఱఫ్ర.ప్రశీజ%లో ప్రచురించబడిన పరిశోధనలో యాలకులను వివరంగా అధ్యయనం చేశారు. ఈ పరిశోధన డయాబెటిక్ రోగులకు యాలకులు ప్రయోజనకరంగా ఉంటుందని నిరూపించింది.ఈ అధ్యయనంలో టైప్ 2 డయాబెటిస్ ఉన్న 80 మంది రోగులు పాల్గొన్నారు. ఈ వ్యక్తులు పది వారాల పాటు భోజనం తర్వాత ప్రతిరోజూ 3 గ్రాముల ఏలకులు తినాలని సూచించారు. ఈ అధ్యయనం రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఏలకులు ప్రభావవంతంగా ఉంటుందని చూపించింది. డయాబెటిక్ రోగులు భోజనం తర్వాత ప్రతిరోజూ కనీసం 3 గ్రాముల ఏలకులు తినాలి. ఇది రక్తంలో చక్కెరను నియంత్రణలో ఉంచుతుంది.

యాలకులు ఎలా తినాలి?

యాలకుల పోషక ప్రయోజనాలను పొందడానికి ఉత్తమ మార్గం ఏమిటంటే, 4 నుండి 5 యాలకులను తొక్క తీసి రాత్రంతా 1 లీటరు నీటిలో నానబెట్టడం. మరుసటి రోజు ఉదయం, ఈ నీటిని మరిగించి, వడకట్టి, ఒక గిన్నెలో పోయాలి. కొంచెం చల్లబరచండి.. ఆ తర్వాత ఉదయం ఖాళీ కడుపుతో త్రాగండి. లేదా, నల్ల యాలకుల గింజలను నమిలి తినండి.

బరువు తగ్గడానికి యాలకులు:

బరువు తగ్గడానికి మీరు యాలకులను కూడా ఉపయోగించవచ్చు. దీనిలోని ఫైబర్ మీ జీవక్రియను పెంచుతుంది. ఇది మీ బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే, ప్రతి ఉదయం నిద్రలేచిన వెంటనే ఖాళీ కడుపుతో యాలకుల నీరు త్రాగాలి.

జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

యాలకులలో ఉండే ఫైబర్ మీ జీర్ణవ్యవస్థకు కూడా మేలు చేస్తుంది. ఇది ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. కడుపు సమస్యలను నివారిస్తుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, యాలకులు తినడం వల్ల మీకు ఉపశమనం లభిస్తుంది.

రక్తపోటు అదుపులో ఉంటుంది.

యాలకులలో పొటాషియం లభిస్తుంది. అటువంటి పరిస్థితిలో, యాలకుల నీరు తీసుకోవడం వల్ల మీ రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది. ఇది మీ శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను పెంచదు. గుండె సంబంధిత అన్ని వ్యాధుల నుండి మిమ్మల్ని సురక్షితంగా ఉంచుతుంది.

చక్కెర స్థాయిలు కూడా పెరగవు..

రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో యాలకుల నీరు సహాయపడుతుంది. మీరు డయాబెటిస్‌తో బాధపడుతుంటే, ఇది మీకు చాలా ప్రభావవంతంగా ఉంటుందని పేర్కొంటున్నారు.. అయితే.. చక్కెర స్థాయిలు పెరిగితే.. వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది.



## టీ20 వరల్డ్‌కప్: వికెట్ కీపర్ రేసులో జితేశ్ శర్మ, సంజు శాంసన్

కొన్ని నెలల్లో జరగనున్న టీ20 వరల్డ్‌కప్ నేపథ్యంలో, వికెట్ కీపర్ స్థానం కోసం సంజు శాంసన్, జితేశ్ శర్మల మధ్య పోటీ నెలకొంది. దక్షిణాఫ్రికాతో జరిగిన మొదటి టీ20లో జితేశ్ శర్మకు అవకాశం దక్కింది. ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా 101 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం జితేశ్ శర్మ మాట్లాడుతూ, సంజు శాంసన్ తనకు పెద్దన్నలాంటివాడని, వారిద్దరి మధ్య ఆరోగ్యకరమైన పోటీ జట్టుకు మేలు చేస్తుందని, తామిద్దరం సోదరుల్లాంటివాళ్లమని, సంజు తనకు ఎంతో సహాయం చేశాడని తెలిపాడు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..